నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 78 శనివారం, డిసెంబర్ 13, 2025 , పేజీలు - 12 వెల : 2/-


అనుభవం..!

కాలం ఎవరికోసం ఆగదు..
ప్రతి అనుభవం ఎక్కడో ఒకచోట
ఉపయోగపడుతుంది ...
ఎందుకంటే ఏ అనుభవం సులువుగా రాదు...
అనుభవిస్తే తప్ప...!


విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155


# ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

**ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం**

**జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటి సిఎం భట్టి, శ్రీధర్ బాబుల చర్చ**



**హైదరాబాద్,డిసెంబర్ 12:** ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్

మిగతా2లో...

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం


**లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం**

**చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**

**మృథుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు**



# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

**● ఒక్కొక్కరికి 5లక్షల చొప్పన చెక్కుల అందచేత**

**● శిక్షకులకు 2లక్షల చొప్పన చెక్కులు పంపిణీ**




**అమరావతి,డిసెంబర్ 12:** ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల

మిగతా2లో...




# హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

**- సిఎం రేవంత్, కెటిఆర్‌లతో వేర్వేరుగా భేటీ**




రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం
డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం
పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు
బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు
పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం
నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్
ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు
రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ
కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

# దేశంలో రెండుదశల్లో జన కులగణన

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 :** ప్రధాన నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ ఇవాళ (శుక్రవారం) కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో ముఖ్యమైనది జనగణన కోసం నిధులు కేటాయించడం. ఈ సారి జనగణన కోసం కేటాయించిన రూ.11,718 కోట్ల బడ్జెట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2027లో రెండు విడతల్లో జనగణన జరగనుంది. అయితే ఈసారి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి

మిగతా2లో...



# భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

**సుప్రీంలో పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం**

**అందరినీ చంద్రమండలానికి తరలించాలా అని వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 :** ప్రజల్ని చంద్రుడి పైకి తరలించాలా? మరెక్కడికైనా పంపాలా? అంటూ సుప్రీం శుక్రవారం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ జనాభాలో 75 శాతం మంది భూకంపాల జోన్‌లోనే ఉన్నారని, భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని

మిగతా2లో...

# విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

**నిరంతరాయంగా పరిమితి విధించడం సాధ్యం కాదు**

**లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 :** విమానయాన రంగంలో ఏడాది పొడవునా టికెట్ ఛార్జీలపై నియంత్రణ సాధ్యం కాదని కేంద్రం తెలిపింది. అలాగే ధరలపై పరిమితి విధించడం కూడా అసాధ్యం అని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల వినియోగదారులకు కూడా ప్రయోజనకరమని చెప్పారు. పండగల సీజన్‌లో మాత్రం టికెట్ ధరలు పెరగడం సహజమని పేర్కొన్నారు. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ ధరలను నియంత్రించాలంటూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై శుక్రవారం రామ్మోహన్ నాయుడు మాట్లాడారు.

మిగతా2లో...

# పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

**- 44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ**

**- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది**

**- పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,డిసెంబర్ 12 :** పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటక పోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా

మిగతా2లో...

# కేశవరావు , పోచారం తదితర 9 మందికి కేబినేట్ హోదా

**ఎర్రోళ్ల శ్రీనివాస్ కేసుపై హైకోర్టులో విచారణ**






# సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

**- మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమాచారం**

**హైదరాబాద్,డిసెంబర్ 12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే 'మెస్సీ గోట్ ఇండియా టూర్'

మిగతా2లో...

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**అల్లూరిజిల్లా,డిసెంబర్ 12:** అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామ రాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు.

బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటిం చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

(మొదటి పేజీ తరువాయి)

బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ఒఎ టూల్స్?జ్జీ÷ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ రంగంలో జర్మనీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. పాల్గొన్న జర్మన్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం రూపొంది ంచిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి రంగంలో స్పష్టమైన లక్ష్యాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు ఉండటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరి టీ, స్కిల్డ్ లేబర్ ఎక్స్ఛేంజ్, విద్య, పరిశ్రమల రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. జర్మన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు భారీ స్థాయిలో ఉన్నాయని, ముఖ్యంగా బోష్ వంటి మెగా కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింత విస్తరిం చేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో 60,000 మంది భారతీయ విద్యా ర్థులు చదువుతున్నారని, తెలంగాణ యువత ప్రతిభ అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది జర్మన్ పార్లమెంట్ సభ్యుల తో పాటు సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణ తరఫున ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణభాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, ప్రణాళిక శాఖ సెక్రటరీ బుధప్రకాశ్‌జ్యోతి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పంచాయితీ ఫలితాలతో


# కాంగ్రెస్ పతనం

(మొదటి పేజీ తరువాయి)

పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవు తుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

# కేశవరావు , పోచారం తదితర 9మందికి కేబినేట్ హోదా

● ఎర్రోళ్ల శ్రీనివాస్ కేసుపై హైకోర్టులో విచారణ



**హైదరాబాద్,డిసెంబర్ 12:** కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో సహా కొందరికీ కేబినెట్ హోదా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టులో బిఆర్ఎస్ నేత సవాల్ చేశారు. ఈ జీవోను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత ఏరోళ్ల శ్రీనివాస్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిల్‌పై శుక్రవారం విచారణ జరిగింది. కాంగ్రెస్ నేతలు కేశవరావు , పోచారం శ్రీనివాసరెడ్డి , సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, చిన్నారెడ్డిలతోపాటు మరో తొమ్మిది మందికి కేబినెట్ హోదా చట్ట విరుద్ధమని పిటిషన్‌లో ప్రస్తావించారు. రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పడంతో చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మాత్రమే కేబినెట్ హోదా ఇవ్వాలని వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా ఉంటుందని ఏరోళ్ల శ్రీనివాస్ వివరించారు. రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసి పుచ్చి ఓ నెంబర్ కేటాయించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2017లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేశారని గుర్తుచేశారు.

# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

● ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు

● పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్



**హైదరాబాద్,డిసెంబర్ 12:** ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు.

# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

(మొదటి పేజీ తరువాయి)

చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# దేశంలో రెండుదశల్లో జన కులగణన

(మొదటి పేజీ తరువాయి)

జనగణన చేపట్టనున్నారు. కాగా ఇలా డిజిటల్ టెక్నాలజీతో జనగణన చేపట్టడం ఇదే తొలిసారి .బొగ్గు గనుల్లో సంస్కరణలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఆ పథకం పేరును మార్చింది. అదే విధంగా ఈ పథకం కింద పని దినాలను 100 నుంచి 120కి పెంచింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అదేవిధంగా భారత్-ఒమన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌కు, బీమా రంగంలో ఫుల్ ఎఫ్‌డీఐలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కాగా జనగణనతోపాటే కులగణనను కూడా కేంద్రం చేపట్టనుందని మంత్రి తెలిపారు. అయితే వ్యక్తుల కులం వివరాలు దాచి ఉంచుకునే అవకాశం పౌరులకు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. డిజిటల్ డాటాలో పౌరులు తమ వ్యక్తిగత వివరాలను హైడ్ చేసుకుంటే ఎవరికీ కనిపించవని, కేవలం ప్రాథమిక సమాచారం మాత్రమే కనిపిస్తుందని స్పష్టం చేశారు.

# భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

(మొదటి పేజీ తరువాయి)

తగ్గించడానికి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం, ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును జస్టిన్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు వినిపించేందుకు పిటిషన్ స్వయంగా హాజరయ్యారు. గతంలో ఢిల్లీ మాత్రమే అధిక భూకంప జోన్ భాగంలో ఉండేదని, కానీ ఇటీవల భారత్ జనాభాలో 75 శాతం మంది ఈ జోన్ లో ఉన్నారని తెలిపారు. దీనికి ప్రతిగా..అయితే మనం అందర్ని చంద్రుడిపైకి లేదా మరెక్కడికైనా తరలించాలా అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల జపాన్ లో పెద్ద భూకంపం వచ్చిందని పిటిషనర్ చెప్పారు. మనం ముందుగా ఈ దేశంలోకి అగ్నిపర్వతాలు తీసుకురావాలి, అప్పుడు మనం భారత్‌ను జపాన్‌తో పోల్చవచ్చు అని ధర్మాసనం పేర్కొంది. భూకంపం సంభవించి నప్పుడు నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని పిటిషనర్ కోరాడు. దీనికి ప్రతిగా అది ప్రభుత్వం చూసుకోవాల్సిన విషయమని, ఈ కోర్టు దీనిని చేయలేదని, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం చెప్పింది.

# విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల పౌరవిమానయాన రంగం వృద్ధి చెందుతుందని చెప్పారు. అప్పుడే కొత్త ప్లేయర్లు ఈ రంగంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగని కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా ధరలు పెంచుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. అవసరమైన సమయాల్లో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. కంపెనీలు తమకు దఖలు పడిన అధికారాన్ని దుర్వినియోగం చేసిన సందర్భాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకున్న ఉదంతాలనూ పస్తావించారు. కొవిడ్, కుంభమేళా, పహల్గాం ఉగ్రదాడి సమయాల్లో విమాన టికెట్ ధరలు అసాధారణంగా పెరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుందన్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తన ప్రత్యేక అధికారాలను వినియోగించి టికెట్ ధరలను అదుపు చేసిందని తెలిపారు. ఏవియేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో ప్రభుత్వం చూడాల్సి ఉంటుందని, అంతే తప్ప కేవలం ఛార్జీలపై పరిమితి ఒక్కటే పరిష్కారం కాదని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే దేశంలో విమాన టికెట్ ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

# సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహూల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెస్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

**హైదరాబాద్,డిసెంబర్ 12:** నగరానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో అఖిలేష్ యాదవ్ భేటీ అయ్యారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పర్యటిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష నేతలను కలుస్తూ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నారు. ఆ తర్వాత కాసేపటికి నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి అఖిలేశ్ యాదవ్ చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుతో భేటీ అయ్యారు. తెలంగాణ తాజా రాజకీయ అంశాలపై నేతలంతా చర్చించారు. అనంతరం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు చేరుకున్న అఖిలేశ్.. యాదవ సంఘాల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంటూరు లెక్కలు తుడిచేసిన గోదావరి

- లెక్కలు తేల్చిన 2022గోదావరి ముంపు..
- (ఏ) (బి)( సి) (డి) బ్లాకులు విభజించి కాకి లెక్కలతో నిర్వాసితులకు కంటతడి మిగిల్చారు..
- 2022,లో గోదావరి ముంపుకు పూర్తిగా మునిగిపోయిన సంజయ్ నగర్ కాలనీ..
- గోదావరి ముంపుకు కుక్కునూరు సంజీవ్ నగర్ కాలనీ ఖాళీ చేసి 15 రోజులు పునరావాస కేంద్రంలో బిక్కుబిక్కుమంటూ గడుపుతూ తడిసి ముద్దయిన నిర్వాసితులు..
- పాలకులు మారుతున్న పూర్తిగా గోదావరిముంపుకు గురై నష్టపోతున్న నిర్వాసితులకు పరిహారం అందట్లేదు..
- 2017లో కుకునూరు మండలంలో ముంపుకు గురవుతున్న భూములకు భూమి పరిహారం ముట్ట చెప్పారు..
- 2024, 2025 ఇటీవల సంవత్సర కాలంలో కుకునూరు మండలంలో కొన్ని గ్రామాలు పరిహారం నిర్వాసితుల ఖాతాలో జమ చేసినారు.
- ఈ ప్రాంతం లోపూర్తిగా మరి కొన్ని గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి అభివృద్ధికి ఆమడ దూరంలో ముంపు గ్రామాలు..





చర్చ : ప్రతినిధి కుక్కునూరు :ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తుది అంకానికి చేరింది, కుకునూరు మండలంలో కొన్ని గ్రామాలకు పరిహారం నిర్వాసితుల ఖాతాలో జమ చేశారు.కాగా కుక్కునూరు మండల కేంద్రంలో సంజీవ్ నగర్ ను ఏ బి సి డి బ్లాక్ ల విభజనతో పూర్తిగా గోదావరి ముంపుకు గురవుతున్న ముంప జాబితాలో ఉన్న నిర్వాసితులకు పరిహారం అందక నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారు. కుకునూరు మండలం మాధవరం పంచాయతీ కౌండిన్య ముక్తి మరికొన్న కొన్ని గ్రామాలకు పరిహారం అందక నిర్వాసితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కు ప్రతి ఏడాది జూన్. జులై.నెలలో గోదావరి పోటెత్తడంతో ముంపు గ్రామాలు గోదావరిముంచెత్తి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాగా 2022 ఉగ్రరూపం దాల్చిన గోదావరి ఉధృతకు కుకునూరు గ్రామాన్ని గోదావరి చుట్టుముట్టింది. కాగా కుక్కునూరు సంజీవ్ నగర్ కాలనీ పూర్తిగా ముంచెత్తి ఇండ్లు నేలమట్టమై తుడిచిపెట్టుకు పోయాయి.ఇంట్లో ఉన్న సామాగ్రి గోదావరి వరదకుకొట్టుకుపోయి నిర్వాసితులు కట్టుబట్టలతో పునరావాస కేంద్రాలకు వెళ్లి జోరు వర్షంలో తడిసి ముద్దయి 15 రోజులు అరణ్య రోదన గడిపారు. 2017 సంవత్సరం భూసేకరణ జరిగి భూములు కు పరిహారం రైతుల బ్యాంకు ఖాతాలో జమైనాయి.ఈ ప్రాంతం ముంపు ప్రాంతముగా ఏర్పడింది పడింది. వ్యవసాయం కుంటుపడింది. ప్రతి ఏట గోదావరి ముంచేతడంతో నిర్వాసితులు వ్యవసాయ కూలి పనులు లేక రైతు కూలీలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. 2022 గోదావరికి వరదకు పూర్తిగా ముంచి ఎత్తిన గ్రామాలు.. మెరక ప్రాంతంలో ఉన్న కొన్ని గ్రామాలకు ప్రభుత్వం పరిహారం ముట్ట చెప్పింది. కాగా ప్రతి ఏడాది గోదావరి ముంచేత్తుతూ 2022 గోదావరికి కొన్ని ఇండ్లుతుడిచిపెట్టుకు పోయాయి. పూర్తి ముంపులో ఉన్న కుక్కునూరు గ్రామం సంజీవ్ నగర్ కాలనీ నిర్వాసితులకు పరిహారము వ్యక్తిగత పరిహారం యువతీ యువకులకు అందక కంటతడి పెడుతున్న నిర్వాసితులు.. 2014లో గత పాలనలో ప్రభుత్వాలు ఏ బి సి డి బ్లాక్ లు విభజించి పూర్తిగా ముంపుకు గురవుతున్న నిర్వాసితులమైన మాకు తీరని అన్యాయం చేశారని నిర్వాసితులు కన్నీరు పర్యంతం అవుతూ రోదిస్తున్నారు. నిజం దేవుడు ఎరుగు, నీళు పల్లము ఎరుగును సామెతగా, ప్రతి ఏట గోదావరి కుకునూరు సంజీవ్ నగర్ గ్రామం ముంచెత్తుతుంటే అధికార యంత్రాంగం ఏబిసిడి బ్లాక్లు విభజించి కాంటూరు లెక్కలు లో చేర్చి మాకు తీరని అన్యాయం చేశారని నిర్వాసితులు వాపోతున్నారు. ఇకనైనా ప్రభుత్వం దృష్టి సారించి అధికార యంత్రాంగాన్ని గ్రామంలోకి పంపి సమగ్ర సర్వే నిర్వహించి కుకునూరు మండల కేంద్రం సంజీవ్ నగర్ కాలనీ నిర్వాసితులకు పోలవరం %=ఢ=% మరియు యువతి యువకులకు వ్యక్తిగత పరిహారం అందజేయాలని కాగా 2017 సంవత్సరం కటప్ డేటు ఉపసంహరించి నేటికీ ఈ ప్రాంతంలో దశాబ్దాల కాలం నుంచి ఈ ప్రాంతంలో ఉంటున్న నిర్వాసితులు కుటుంబాలలో ఉన్న యువతీ యువకులకు 18 సంవత్సరాల నిండిన వారికి పరిహారం అందజేయాలని నిర్వాసితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రతి ఏడాది వరద ముంపుకు తుడిచిపెట్టు కుపోతున్న కుకునూరు మండల కేంద్రం సంజీవ్ నగర్ కాలనీ ముంపు జాబితా గా పరిగణించి గుర్తించి నిర్వాసితులకు పరిహారం అందించి న్యాయం చేయాలని నిర్వాసితులు కోరుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్లో కాంగ్రెస్ గ్రాఫ్ పెంచుతున్న..

- సర్పంచ్ అభ్యర్థుల గెలుపునకు
- కాలుకు బల్పం కట్టుకొని తిరిగాను..
- సర్పంచ్ ఎన్నికల్లో ఘనవిజయంతో రెట్టింపైన ఉత్సాహంతో పనిచేస్తా..
- స్థానిక సంస్థల ఎన్నికలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేలా కృషి చేస్తా..
- సర్పంచ్ ఎన్నికల్లో
- బీఆర్ఎస్ బీజెపి చీకటి ఒప్పందం..
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎమ్మెల్యే గంగుల పరస్పరం సహకారం..
- ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకొని విచ్చలవిడిగా కోట్లు ఖర్చు..
- అక్రమంగా అభ్యర్థులను కొనేయడం వారి సంస్కృతిగా మారింది..
- ప్రధాన గ్రామాల్లో బీఆర్ఎస్ పోటీ చేసే చోట బిజెపి పోటీ చేయలేదు బిజెపి పోటీ చేసే చోట బీఆర్ఎస్ పోటీ చేయలేదు..
- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ది బ్రహ్మాండమైన విజయం..
- నియోజకవర్గ చరిత్రలోనే రికార్డు బ్రేక్ చేశాం..
- అత్యధికంగా 11 గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు గెలిచారు..
- సీఎం.. పార్టీ శ్రేణులకు ధైర్యంగా ఉంటా.. అండగా ఉంటా.. వెన్నుదన్నుగా నిలుస్తా..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం గ్రౌండ్ లోనే ఉంటూ పార్టీ గ్రాఫును మరింత పెంచుతున్నానని ఇందుకు నిదర్శనం సర్పంచ్ ఎన్నికల్లో 11 గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయమేనని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సర్పంచుల అభ్యర్థుల విజయంతో మరింత రెట్టింపు పైన ఉత్సాహంతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచ్లుగా గెలిపించేందుకు తాను స్వయంగా కాళ్లకు బల్పం కట్టుకొని తిరిగానని ఇందుకు తిరుగులేని విజయం సాధించామని తెలిపారు.శుక్రవారం కరీంనగర్లోని మైత్రి హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్రావు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజెపి చీకటి ఒప్పందం చేసుకున్నాయని ఇది ప్రతి ఎన్నికల్లో బట్టబయలు అవుతున్నదని ఆరోపించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒకరికొకరు సహకరం చుకుంటున్నారని ఆరోపించారు. వారి ఆగడాల వల్లే కరీంనగర్లో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వరలో వాటికి అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో గ్రానైట్ పరిశ్రమ గ్రానైట్ క్వార్రీ ఇసుక మాఫియా తో కలిసి బీఆర్ఎస్ బీజెపి నేతలు ఒక ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని మండిపడ్డారు. ఈ తతంగం అనేక ఏండ్ల నుంచి కొనసాగుతున్నదని ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఏళ్ల నుంచి విచ్చలవిడిగా ఎన్నికల్లో కోట్లది రూపాలు కుమ్మరిస్తూ ఖర్చు అభ్యర్థులను సంతలో పశువులనుకున్నట్లు కొనడం జరుగుతుందని ఆరోపించారు. వారి ఆగడాల వల్ల గ్రామాలు చిన్న భిన్నమయ్యాయి అని మండిపడ్డారు. బిజెపి బీఆర్ఎస్ నుంచి కేవలం 9 మంది అభ్యర్థులే గెలిచారని తెలిపారు. వారి చీకటి ఒప్పందం సర్పంచ్ ఎన్నికల్లో మరోసారి బట్టబయలైందని ప్రజలు వారిని నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. ఇసుక మైనింగ్ గ్రానైట్ మాఫియాతో కలిసి ఒక ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకొని కోట్లది రూపాయలు విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఆగడాలకు తెగబడ్డారని మండిపడ్డారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రధాన గ్రామాల్లో బీఆర్ఎస్ పోటీలో ఉన్న చోట బిజెపి అభ్యర్థులు పోటీ చేయలేదని బిజెపి అభ్యర్థులు పోటీ చేసిన చోట బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేయలేదని పేర్కొన్నారు. నామమాత్రంగా పోటీలో ఉన్నచోట ఇరు పార్టీలు చీకటి ఒప్పందం కుదుర్చుకుని ఒకరికొకరు సహకరించుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ రూరల్ మండలం కొత్తపల్లి మండలాల్లో ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఐదుగురు సర్పంచులు గా గెలిచారని బిజెపి నుంచి నలుగురు అభ్యర్థులు గెలిచారని తెలిపారు. కాజీపూర్ కమాన్పూర్ నగునూరు మొగ్దుంపూర్ గ్రామాల్లో అసలు బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీలో లేరని ఆరోపించారు.కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలోనే గత 10 ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం లేని గ్రామాల్లో సర్పంచులుగా గెలిచి రికార్డు సృష్టించామని తెలిపారు. రికార్డు బ్రేక్ చేసి 11 మంది అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకున్నామని, తాను ముందుండి వారిని గెలిపించానని తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ బిజెపి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ మరింత పెంచడానికి కరీంనగర్ నియోజకవర్గంలో పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తానని రాజేందర్రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ లోనే ఉండి గ్రౌండ్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారని ఆయన ఆదేశాల మేరకు ముందుకెళ్తున్నానని తెలిపారు. రాబోయే మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించేలా ముందుండి కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి కరీంనగర్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని కోరుతున్నారా ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారా అని విలేకరులు ప్రశ్నించగా ముఖ్యమంత్రి ఆదేశాలు ఎలా ఉంటే అలా పాటిస్తానని పేర్కొన్నారు. మేయర్ గా జడ్పీ చైర్మన్గా పోటీ చేసే ఛాన్స్ లేదని ఆ అవకాశం యువతకు ఇస్తామని తెలిపారు. కరీంనగర్ రూరల్ కొత్తపల్లి మండలాల్లో తాహెర్ కొండాపూర్ బహదూర్ఖాన్పేట, దుబ్బ పల్లి చేగుర్తి నల్లకుంటపల్లి జూబ్లీ నగర్ ఫకీర్ పేట ఎల్లబోతారం చర్ల బూత్కూరు చామనపల్లి ఎలగందుల గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారని వీరి గెలుపు కోసం రాత్రింబవళ్లు అహర్నిశలు కష్టపడ్డానని రాజేందర్ రావు తెలిపారు. ఈ విజయంతో మరింత రెట్టింపు పైన ఉత్సాహంతో పనిచేస్తామని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా గ్రామాల్లో కాంగ్రెస్కు ఎలాంటి ప్రాతినిధ్యం లేదని కాంగ్రెస్ గ్రాఫును రోజురోజుకు పెంచుతూ సర్పంచ్ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించామని పేర్కొన్నారు. 11 మంది సర్పంచులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఫోటోషూట్ ఫోటో ఆప్ పై ఆసక్తి లేదని సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో సోనియాగాంధీ జన్మదినం ఉన్నప్పటికిని అభ్యర్థులకు గెలుపునకు గ్రౌండ్ లో ఉండి వర్క్ చేశానని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థులను పెద్ద మొత్తంలో విజయం సాధించేలా పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్లామని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు అనంతుల రమేష్ పాల్గొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో పార్టీ శ్రేణులకు ప్రజలకు వెన్నుదన్నుగా అండగా ధైర్యంగా ఉంటానని ఎలాంటి కష్టం వచ్చినా ఏ సమస్య వచ్చినా ముందుండి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్ బిజెపి ఆగడాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని రాజేందర్ రావు సూచించారు.విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు అనంతుల రమేష్ పాల్గొన్నారు.

# "స్వచ్ఛ ఏవం యు హరిత రేటింగ్"కు

- జిల్లా నుండి 8 పాఠశాలలు ఎంపిక
- జిల్లా కలెక్టర్ అభినందన



చర్చ :- కరీంనగర్ : స్వచ్ఛ ఏవం యు హరిత విద్యాలయ రేటింగ్ లో జిల్లా నుండి 8 పాఠశాలలు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాయి. ఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే అభినందించారు. ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర జాతీయ స్థాయిలో జిల్లా పాఠశాలలు స్వచ్ఛ ఏవం హరిత రేటింగ్ కు ఎంపిక ఎందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఈ రేటింగ్ కోసం నిర్దేశించిన 6 కాంపోనెంట్లను పూర్తిగా అమలు చేసే ప్రతి విభాగంలో నూరు శాతం మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. అందుకు అవసరమైన సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎంఈఓ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

**జిల్లా స్థాయిలో ఎంపికైన పాఠశాలలు**

గ్రామీణ విభాగంలో 1. కొండాపూర్, చిగురుమామిడి 2. ఇస్లాంనగర్ తిమ్మాపూర్ 3.కాసారం, గంగాధర. 4. ఒద్యారం, గంగాధర 5.పచ్చునూర్, మానకొండూర్ 6. అన్నారం, మానకొండూర్ 7. ధర్మారం, జమ్మికుంట 8. కుమ్మర్వాడి, కరీంనగర్.

## ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో లిఫ్ట్ సబ్ స్టేషన్ పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





చర్చ :- కరీంనగర్ :ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలోని గోదావరివద్ద ఉన్న లిఫ్ట్కు సంబంధించిన సబ్ స్టేషన్ ట్రాన్స్ఫార్మర్లోని కాపర్ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటనపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు స్పందించారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి గారు రాయపట్నం లిఫ్ట్ ప్రాంతాన్ని స్థానిక మండల నాయకులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.తరువాత సంబంధిత అధికారులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ తో ఫోన్ ద్వారా సంప్రదించి, దొంగిలించిన కాపర్ స్థానంలో కొత్త సామగ్రి ఏర్పాటు కోసం అవసరమైన నిధులను వారం రోజుల్లోపే విడుదల చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





చర్చ:- కరీంనగర్ :ధర్మారం మండలంలోని నందిమేడారం, కొత్తూరు, బంజేరు పల్లె తండా గ్రామాలలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు. గ్రామాల్లో జరిగిన ప్రచార సమావేశాల్లో మాట్లాడిన మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాల అమలు వేగవంతమైందని మంత్రి గుర్తుకుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు గ్యాస్ సిలిండర్, రైతులకు రైతుబంధు%-%రైతు భీమా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూర్లు వంటి పథకాల వల్ల ప్రతి కుటుంబం లబ్ది పొందుతోందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.ధర్మారం మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజలు అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించడం అవసరమని చెప్పారు.ప్రచార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ అభ్యర్థులు, గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు: 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం

- కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు



చర్చ:- కరీంనగర్ :కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్., భారతీయ నాగరిక సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూరు మరియు శంకరపట్నం మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది ఈ ఉత్తర్వులు 12-12-2025 శుక్రవారం సాయంత్రం 5:00 గంటల (17:00 %గ్రంటల%) నుండి తేదీ: 14-12-2025 ఆదివారం రాత్రి 11:59 గంటల (23:59 %గ్రంటల%) వరకు అమలులో ఉంటాయి.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ముక్కోటి ఏకాదశి గోడపత్రికల ఆవిష్కరణ




చర్చ భద్రాద్రి కొత్తగూడెం :శుక్రవారం 29 మరియు 30 వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తెలిసే విధంగా దానికి సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్లో ఈనెలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా పూర్తి సమాచారం తెలియడానికి గోడపత్రికలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా అంటించడం జరుగుతుందని అన్నారు. అలాగే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి మరియు ఏర్పాట్లపై సోమవారం నాడు15 తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోడివిజనల్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది, ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత డివిజన్ అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు మరియు అర్చక స్వాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గెలిచిన సర్పంచులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

- కాంగ్రెస్ పార్టీ బలపరచిన వారితో పాటు మిగతా సర్పంచులను సైతం కలిసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరి ఆహ్వానించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- వారి వద్దకే వెళ్లి సుడా చైర్మన్ అభినందనలు తెలుపగా సంతోషం వ్యక్తం చేసిన సర్పంచులు
- ఇప్పటికే పలు గ్రామాలలో సుడా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టిన సుడా చైర్మన్





**చర్చ :- కరీంనగర్ :**కరీంనగర్ రూరల్ మండలం, కొత్తపల్లి మండలం లోని గ్రామాలలో గెలిచిన సర్పంచ్ ల వద్దకే సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్వయంగా వెళ్లి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గత పది రోజులుగా ఎప్పటికప్పుడు వారి గెలుపుకోసం పాటుపడడమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేసే విధంగా కృషి చేసి సుడా నిధుల ద్వారా చేస్తున్న అభివృద్ధితో పాటు రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి వారి గెలుపుకు సహకరించిన సుడా చైర్మన్ కు సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచులతో పాటు ఇతర సర్పంచులను సైతం కలిసి వారిని శాలువాతో సత్కరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.సుడా చైర్మన్ సన్మానం చేసిన వారిలో బోగొండ అయిలయ్య చామన్ పల్లి,కూర నరేష్ రెడ్డి చర్లభూత్కూర్,మోతె ప్రశాంత్ రెడ్డి దుబ్బపల్లి,గుర్రం సంధ్య తిరుపతి బహదూర్ ఖాన్ పేట్,బొద్దుల విజయలక్ష్మి ఫకీర్ పేట్,భాషవేని సరోజన మల్లేశం చేగుర్తి,వడ్లూరి అంజయ్య నల్లగుంట పల్లి,ఆకుల యాదగిరి తహర్ కొండా పూర్.

# వేతనాల చెల్లించకపోతే ఈ నెల 18 నుంచి నిరవధిక సమ్మె

- ఏ ఐ టి యు సి





**చర్చ, సత్తుపల్లి:**కల్లూరు నూతన మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్మికులు వేతనాలు అందక గత ఆరు నెలలుగా ఇబ్బందులు పడుతున్నామని ఈ నెల 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తహసిల్దార్ పులి సాంబశివుడుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పాటు నుంచి కార్మికులు వేతనాలు అందక అప్పు ల పాలై అష్ట కష్టాలు పాలవుతూ ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారని కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం స్పందించి వారికి వేతనాలు అందించాలని ఆరు నెలల నుంచి పస్తులతో జీవితాలు జీవిస్తున్నారని తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు దామాల దయాకర్ రావు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణ, కార్యదర్శి వజేర్మియా, నాయకులు జినుగు మణిరాజు, చింతపల్లి శ్రీను, ప్రకాష్ మోదుగు సీతమ్మ, యశోద మున్సిపాలిటీ కార్మికులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సత్తుపల్లా... చెత్త పల్లా





**చర్చ, సత్తుపల్లి :** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల ఒకటో వార్డు గుడిపాడు శివారులో ఒకపక్క మిషన్ భగీరథ పైపులు లీకై ఇళ్ల మధ్యలో నీళ్లు చెరువును తలపిస్తూ ఉంటే మరోపక్క చెత్త చదారంతో పందులు స్వైర విహారం చేస్తుండడంతో కాలనీ వాసులు అనారోగ్యం పాలు అవుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడటం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవని మిషన్ భగీరథ పైపు లీకై కొన్ని నెలల పాటు ఇదే పరిస్థితి ఏర్పడి ఉందని ఆ పైపు లీకేజీ బందు చేయడంలో అధికారులు పట్టించుకోవడంలేదని ఈ ప్రాంతమంతా బురదమయంతో పందులు సంచారంతో గుడిపాడు వాసులు జ్వరాలతో అల్లాడుతున్నారని కాలనీవాసులు చెబుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపు లీకేజీని, మరియు పందులు కట్టడిని చేయాలని ప్రజల కోరుకుంటున్నారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి



**చర్చ :- కరీంనగర్ :**జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. శుక్రవారం అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లుతో కలిసి ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తో సమీక్షించారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

# శుక్రవారం సభతో మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






**చర్చ :-బ్యూరో కరీంనగర్ :** శుక్రవారం సభ కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలకు తమ ఆరోగ్యం, పిల్లల పోషణ పట్ల అవగాహన వస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళలకు ప్రభుత్వ కార్యక్రమాల అవగాహన మాత్రమే కాకుండా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. దీనివల్ల చాలామంది మహిళలు రక్తహీనత గురించి తెలుసుకుని అధిగమించారని అన్నారు. తమ పిల్లలు ఎంత బరువు, ఎంత ఎత్తు ఉండాలి అనే విషయం పట్ల తల్లులకు అవగాహన పెరుగుతోందని తెలిపారు. తద్వారా పిల్లలకు పోషకాహారం అందజేస్తూ వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని తెలిపారు.ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఎవరైనా దివ్యాంగ పిల్లలు ఉన్నట్లయితే వారిని భవితా కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు.

ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టీఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించే ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబితా కుమారి, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం కౌన్సిలర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కబ్జాకోర్లకు గుణపాఠం చెప్పాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు







**చర్చ :-బ్యూరో కరీంనగర్ :**ప్రభుత్వ, ప్రైవేటు,అసైన్డ్ భూముల కబ్జాలతో గ్రామాల్లో అరాచకాలకు పాల్పడ్డోళ్లకు పంచాయితీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు శుక్రవారం మానకొండూర్మండలంలోని ఊటూరు,ముంజంపల్లి, చెంజర్ల,పెద్దూరుపల్లి,గంగిపల్లి, కెల్లేడు, పోచంపల్లి,వేగురుప ల్లి, లక్ష్మీపూర్, వెల్ది,జగ్గయ్యపల్లి,శ్రీనివాస్ నగర్,రాఘవాపూర్ ,మానకొ ండూర్ గ్రామాల్లో పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ సర్పంచులు గ్రామాల్లో అరాచకాలు సృష్టించారని, ప్రభుత్వ అసైన్డ్ భూములే కాకుండా ప్రైవేట్ భూములను కబ్జా చేసి అక్రమంగా అమ్ముకున్నారని ఆరోపించారు. అలాంటి వారిని మళ్లీ మనం ఎన్నుకుంటే అగచాట్లు తప్పవని ఆయన హెచ్చరించారు. కబ్జాకోరులను అవినీతిపరులను పంచాయతీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఆయన కోరారు.గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న వారిని సర్పంచులుగా వార్డు సభ్యులుగా గెలిపించుకోవాలని కవ్వంపల్లి కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక హామీలను అమలు చేసిందని ఆయన చెప్పారు. మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన చెప్పారు. అందులో భాగంగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందని, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అందించడమే కాకుండా ఇప్పటివరకు మూడు పర్యాయాలు వడ్డీ లేని రుణాలను అందించినట్టు ఆయన చెప్పారు. టిఆర్ఎస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని, కొత్త రేషన్ కార్డులకు కోసం ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి వేసారి పోయారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, కుటుంబ సభ్యుల అదనపు పేర్ల నమోదుకు పెసలు బాటు కల్పించిందని ఆయన చెప్పారు. అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే యువతకు 65 వేల ఉద్యోగాలు ఇచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన, నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలని ఉద్దేశంతో 200 కోట్లతో నియోజకవర్గాని కో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు.తొలి విడుత తీర్పుతో ప్రజల విశ్వాసం చూరగొన్నాంతొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల ద్వారా ప్రజామోదం పొందామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.తొలి విడుత ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా వచ్చాయని, ఈ తీర్పుతో ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉన్నట్టుగా తేటతెల్లమైందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజలు లబ్ధి పొందుతున్నారని, అందుకే తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో ప్రభుత్వానికి మద్దతు తెలిపారని ఆయన పేర్కొన్నారు. మలివడత పంచాయతీ ఎన్నికల్లోను కాంగ్రెస్ వైపే ముగ్గు చూపుతారని ఆశాభవాన్ని ఆయన వ్యక్తం చేశారు.
ఈ ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు వెలిశెట్టి కళ్యాణి -కిషోర్ఊటూరు, నందగిరి కనకలక్ష్మీ- రవీంద్రాచారి (ముంజంపల్లి), గొల్లెన కనకమ్మ- కొమురయ్య, రామగిరి హరీష్(పెద్దూరుపల్లి),వాల అంజుత్ రావు(గంగిపల్లి), రాగుల లక్ష్మీ- కుమార్(కెల్లెడు), దాసరి శ్రీనివాస్ (పోచంపల్లి), మందల మల్లారెడ్డి( వేగురవెల్లి), మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, మాజీ ఎంపీటీసీ గోపు శ్రీనివాస్ రెడ్డి, బొంగని సునీల్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మోతె సదయ్య. గడ్డం రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధాపురం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి రోడ్ షో కు భారీ స్పందన

- జగన్నాథపురంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంజా వినోద్ రోడ్ షో కు ప్రజల భారీ స్పందన.
- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆశీస్సులతో భారీ విజయం సాధించాలని
- మంత్రి సీతక్క, తనయులు సూర్య మరియు సంతోష్ హాజరు.









**చర్చ:- ములకలపల్లి :**స్థానిక ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు తమ బలాబలాలు చూపించడంలో ఒకరిని మించి ఒకరు దూసుకెళ్తున్నారు స్థానిక ఎన్నికలను సైతం శాసనసభ ఎన్నికల మాదిరి ప్రచారాలతో రోడ్ షో లతో హడావుడి చేసేస్తున్నారు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా నిలిచిన కుంజా వినోద్ ఘనంగా, అతి పెద్ద ఎత్తున రోడ్షో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తన గ్రామం నుండి ప్రారంభమైన ఈ రోడ్షో, ప్రధాన రహదారుల మీదుగా రోడ్ షో నిర్వహించారు.భారీగా బైకులు, కార్లు, జెండాలు, డప్పులు, పార్టీ నినాదాలతో గ్రామంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. యువత నుంచి మహిళల వరకు, పెద్దలు నుంచి గిరిజన సోదరుల వరకు ప్రజలు పెద్ద సంఖ్యలో రోడ్షోలో పాల్గొనడం విశేషం. కాంగ్రెస్ పార్టీకి గ్రామంలో పెరుగుతున్న మద్దతు ఈ ర్యాలీతో స్పష్టమైంది.
ఈ రోడ్ షో ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి సీతక్క తనీయులు సూర్య మరియు సంతోష్ లు హాజరై అభ్యర్థికి మద్దతు తెలియజేశారు.జగన్నాథపురం ప్రజలకు వాస్తవ అభివృద్ధి అందించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం నేను ఏ రోజూ వెనుకడుగు వేయలేదు. గ్రామాలకు రోడ్లు, నీరు, విద్యుత్, పక్షవాతపడిన పథకాలు ఇవన్నీ బలోపేతం చేయడానికి మీ చేతుల మీదగా కుంజా వినోద్ గెలవాలి. మీ ఆశలు మీ భవిష్యత్తు, మీ గ్రామ అభివృద్ధి మా బాధ్యత అని తెలిపారు.అలాగే సీతక్క తనయుడు సూర్య మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పరిష్కరించగలదు. వినోద్ యువ నాయకుడు, కష్టపడే వ్యక్తి, గ్రామ అభ్యున్నతే ఇతని లక్ష్యం అని పేర్కొన్నారు.

**సీతక్క తనయుడు సంతోష్ మాట్లాడుతూ**
జగన్నాథపురం అభివృద్ధి కోసం ఓటు ఒక నిర్ణయం మాత్రమే కాదు అది మీ గ్రామ భవిష్యత్తు. ఈ గ్రామంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు అందరికి అందేలా చెయ్యాలి అంటే మార్పు అవసరం అని అన్నారు.

**సర్పంచ్ అభ్యర్థి కుంజా వినోద్ మాట్లాడుతూ**
మీ ఆశలు నాపై పెట్టిన నమ్మకం నాకు శక్తి. గ్రామం కోసం పగలు రాత్రి తేడాలేకుండా పని నేను సిద్ధంగా ఉన్నాను. ముఖ్యంగా మన గ్రామంలో తాగునీటి సమస్యలు, సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వలు, విద్యార్థులకు వసతి, మహిళల కోసం స్వయం ఉపాధి అవకాశాలు ఇవన్నీ ప్రాధాన్యతగా గుర్తించి పనిచేస్తాను. మంత్రి సీతక్క ఆశీస్సులతో గ్రామం అభివృద్ధి దిశగా ముందుకి తీసుకెళ్తాను అని అన్నారు.రోడ్షో మొత్తం సందడిగా సాగింది. చిన్నారులు పూలు చల్లగా, యువత డప్పులతో నృత్యాలు చేస్తూ, మహిళలు కుంకుమలతో స్వాగతం చేస్తూ పాల్గొన్నారు. గ్రామంలోని వృద్ధులు, సంఘాల ప్రతినిధులు, మంది రైతులు కూడా ముందుకు వచ్చి వినోద్కు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీ లో పర్యటించిన అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ





చర్చ:- అశ్వారావుపేట :మున్సిపాలిటీ కాలనీల్లో అధికారుల పర్యటన చేశారు. మున్సిపాలిటీ లోని కాలనీవాసుల సమస్యలు అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ అడిగి తెలుసుకున్నారు. వివరాల్లోకి వెళితే అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, కాలనీల్లో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా అధికారులు విస్తృత పర్యటన నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీ నుంచి ప్రారంభమైన ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ నేతృత్వంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

### కాలనీల్లో వాస్తవ పరిస్థితుల పై పరిశీలన

మొదట మోడల్ కాలనీలోని వీధుల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్ పనులు, చెత్త సేకరణ విధానాన్ని అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ స్వయంగా పరిశీలించారు. పలు చోట్ల వర్షాకాలం ప్రభావంతోకి దెబ్బతిన్న రోడ్లు, మూసుకుపోయిన కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను పరిశీలించి సంబంధిత అధికారులకు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు.

అనంతరం నందమూరి కాలనీ, జారే కాలనీల్లో సౌరబ్ శర్మ బృందంతో కలిసి పర్యటిస్తూ అక్కడి మౌలిక వసతుల బలహీనతలను పరిశీలించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను విని తక్షణ చర్యలు చేపట్టేలా మున్సిపాలిటీ విభాగాలకు ఆదేశాలు ఇచ్చారు.

### కాలనీవాసులతో ప్రత్యక్షంగా మాట్లాడిన అసిస్టెంట్ కలెక్టర్

పర్యటనలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది అధికారుల ప్రత్యక్ష ప్రజా పర్యటన మూడు కాలనీల్లోనూ అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ స్థానిక ప్రజలను స్వయంగా అడిగి వారి సమస్యలు వివరంగా అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు ప్రధానంగా ఈ అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి ఒత్తిడి తగ్గడం, కొన్ని ప్రాంతాల్లో సరఫరా ఆలస్యం, పాడైపోయిన రోడ్లు, వర్షాకాలంలో రహదారులు ప్రమాదకరంగా మారడం, పలు చోట్ల డ్రైనేజీ లీకేజీలు, కాలువలు మూసుకుపోవడం, వీధి దీపాలు పనిచేయకపోవడం వల్ల రాత్రి సమయంలో అసౌకర్యం, చెత్త సేకరణ క్రమం సరిగా నిర్వహించకపోవడం, పబ్లిక్ ట్యాప్‌లు, మాన్‌హోల్స్ దగ్గర పరిశుభ్రత లోపాలు ఉన్నాయని తమ సమస్యలను అసిస్టెంట్ కలెక్టర్ కు వివరించగా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ ప్రతి ఫిర్యాదును నోట్స్‌లో నమోదు చేస్తూ తక్షణమే పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలపై మున్సిపల్ సిబ్బందిని పిలిచి తక్షణ చర్యలు చేపట్టేలా సూచించారు.

### అభివృద్ధి పనులపై సమీక్ష

పర్యటనలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ, అశ్వారావుపేట మున్సిపాలిటీలో ప్రస్తుతంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రాబోయే ప్రాజెక్టులపై అసిస్టెంట్ కలెక్టర్ కి వివరించారు. కాలనీల్లో రోడ్ల మరమ్మత్తులు, కొత్త పైపులైన్ పనులు, వీధి దీపాల అప్‌గ్రేడేషన్, శానిటేషన్ బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.
అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూ, ప్రతి కాలనీలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. వారి సమస్యలను సకాలంలో పరిష్కరించడం ప్రభుత్వం, మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత. ఎక్కడ సమస్య ఉంటే అక్కడికే వచ్చి పరిశీలించి చర్యలు తీసుకుంటాం అని చెప్పారు.

# మాటకు మణిహారం: 'సామాన్యుడి నుంచే అసామాన్యుడు' కొనకళ్ళ సత్యనారాయణ దాతృత్వం

- ప్రాజెక్ట్ మేనేజర్ అయినా... ప్రజల హృదయాల్లోనే ఆయన స్థానం
- కింద నుండి పైకి' ఎదిగినా, మట్టి రుణం తీర్చుకుంటున్న కొనకళ్ళ
- రెడ్డిగుంపు ఆలయానికి తక్షణ సాయం.

చర్చ:- అశ్వారావుపేట :సామాన్య నేపథ్యం నుంచి వచ్చి, దేశంలోనే అగ్రగామి సంస్థ అయిన మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ లో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ మేనేజర్ స్థాయికి ఎదిగిన మంచి వ్యక్తిత్వం కొనకళ్ళ సత్యనారాయణది. ప్రస్తుతం ఆయన బీహార్ రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయినా సరే, తన స్వగ్రామం అశ్వారావుపేట మండలం, తిరుమలకుంట గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతోనే ఆయన తాత్కాలికంగా గ్రామానికి తిరిగి వచ్చారు. తన పదవి ఎంత పెద్దదైనా, ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ, సేవా స్ఫూర్తి మాత్రం మరింత పెద్దది.

### 150 మంది పైననే ఇంజనీర్లకు ఆయన గురుపీఠం

కేవలం నిర్మాణ రంగంలోనే కాదు, యువతను తీర్చిదిద్దడంలోనూ ఆయన మార్గదర్శకులు. లో ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేస్తూ, ఆయన 150 మందికి పైగా ఇంజనీర్లకు శిక్షణనిచ్చి, వారిని వృత్తిలో నిలదొక్కుకునేలా చేయడంలో కీలకపాత్ర పోషించారు. కింద స్థాయి నుంచి పైకి వచ్చిన వ్యక్తి కావడం వల్లే, ఆయన కష్టపడే ప్రతి యువకుడి ఆశయాన్ని, ఆవేదనను అర్థం చేసుకోగలరు.

### ఇచ్చిన మాట ప్రకారం అమ్మవారికి కానుక

అంతటి వృత్తి నిపుణుడైన సత్యనారాయణ, ఇటీవల



తిరుమలకుంట గ్రామ పంచాయతీ ప్రచారంలో భాగంగా రెడ్డిగుంపులోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం దుస్థితి గురించి తెలుసుకున్నారు. 6వ వార్డు అభ్యర్థి చిప్పల రమణ ఆలయానికి రేకులు లేక భక్తులు పడుతున్న ఇబ్బందులను వివరించగా, ఆయన మనసు కదిలింది.
క్షణకాలం ఆలస్యం చేయకుండా, తన సొంత నిధుల నుంచి ?20,000 విరాళం ప్రకటించారు. "బీహార్‌లో ఉన్నా నా మనసు, నా మూలాలు ఇక్కడే ఉన్నాయి. ప్రజల కష్టం నా కష్టమే. అమ్మ సేవ అంటే నాకెంతో ఇష్టం," అంటూ మాజీ పంచాయతీ ఉపాధ్యక్షులు జుజ్జూరి రాంబాబుకు వెంటనే పనులను ప్రారంభించాలని ఆదేశించారు.

### నిరీక్షణ లేదు, నిబద్ధతే ఉంది: 24 గంటల్లోనే ప్రారంభం

సత్యనారాయణ నిబద్ధతకు నిదర్శనంగా, రాంబాబు కేవలం 24 గంటలలోపే రేకుల నిర్మాణ సామాగ్రిని తెప్పించి, కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు.



'ఒకవైపు దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టులకు మేనేజర్‌గా ఉంటూ కూడా, మరోవైపు సామాన్య ప్రజల దేవుడి సేవకు ఇంతటి వేగంతో స్పందించడం' ఆయన గొప్ప మనసుకు నిదర్శనం.

### మూగజీవాలకూ ఆయన అండ: 'అడిగితే చాలు కాదనడు'

ఆయన సేవ కేవలం మానవ సమస్యలకే పరిమితం కాదు. మూగజీవాలకు నిరంతరం అన్నం, నీరు అందిస్తూ నిస్వార్థ సేవా స్ఫూర్తికి ఆయన చిరునామాగా నిలుస్తున్నారు. ఆయన పదవి, హోదా ఎంత పెద్దదైనా, ప్రజలు ఆయన్ని తమ ఇంటి మనిషిగా, 'అడిగితే చాలు కాదనని' పెద్దన్నగా చూసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కోర్స రాజేష్, 6వ వార్డు అభ్యర్థి చిప్పల రమణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జుజ్జూరి దుర్గారావు, పల్లెల రామలక్ష్మయ్య (జిల్లా టెలిఫోన్ కమిటీ మెంబర్), బొడ్డు సత్యనారాయణ, పానుగంటి శ్రీను, చిప్పల బాబు రెడ్డి (వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ మెంబర్), కోన రోసియ్య, కొనకళ్ళ మోహన్ రావు, వీరంకి మహేష్, యార్లగడ్డ సత్యవతి, యాట్ల చిలకరెడ్డి, చిప్పల ప్రవీణ్ రెడ్డి, ఉమ్మల కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ గ్లోబల్ ఐకానిక్ అవార్డు అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూవీ మేకప్ ఆర్టిస్ట్ సాయిబాను




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మూవీ మేకప్ ఆర్టిస్ట్, మహిళా నాయకురాలు, సామాజిక సేవకురాలు, ఉమెన్స్ వారియర్స్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ అయిన సాయిబాను శుక్రవారం నీతి ఆయోగ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ ఫౌండర్ కొప్పుల విజయ్ కుమార్ నేషనల్ చైర్మన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు హోల్డర్ ఆధ్వర్యంలో, హిప్నో డాక్టర్ పద్మ కమలాకర్, ఐపీఎస్ శ్రీనివాస్, సైదులు వారి చేతుల మీదుగాతెలంగాణ సరస్వత పరిషత్ కింగ్ కోటి హైదరాబాద్ లో " డాక్టర్ ఏ పి జే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ గ్లోబల్ అచీవ్మెంట్ అవార్డు" తీసుకోవడం జరిగింది. సామాజిక సేవ చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న సాయిబాను. మూవీ మేకప్ ఆర్టిస్ట్ గా ఎదుగుతూ,మహిళలకు ఉచితంగా కొత్తగూడెం లో బ్యూటిపార్లోర్ ట్రైనింగ్ ఇస్తున్నారు. కేరళ నుంచి స్పెషల్ గా తెప్పించే హెయిర్ ఆయిల్స్, వెయిట్ లాస్ ఆయిల్స్ చాలా తక్కువకే అందరికి ఇస్తున్నారు. మహిళలు ఎల్లపుడు తమ కాళ్ళ మీద తాము నిలబడేలాగా చేస్తున్నారు. మహిళలలో ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసి ధైర్యంను నింపుతూ ముందుకు దూసుకుపోతున్నారు. ఏ ఆడపిల్లకు అన్యాయం జరిగిన ముందు ఉండి పోరాటం చేస్తున్నారు. సామాజిక అసమానతలకు గురికాకుండా, మానవ హక్కుల గురించి అవగాహనా కల్పిస్తున్నారు. మహిళలు రాజకీయాలలో కూడా ఇంకా అభివృద్ధి చెంది ముందుకు రావాలి. ఇలాంటి అవార్డ్స్ మరెన్నో రావాలి అని కోరుకుంటున్న. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొప్పుల విజయ్ కుమార నేషనల్ చైర్మన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు, మరియు డాక్టర్స్, లాయర్స్, ఐపీఎస్ పోలీస్ ఆఫీసర్స్, మరియు మిగతా వాళ్ళు పాల్గొన్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు.

# యూరియా కొరత రాకుండ చూడండి

- కేంద్రానికి లేఖ రాసిన పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ

చర్చ,గోదావరిఖని:రాబోయే సాగు సీజన్ లో రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని అవసరమైన యూరియా రవాణా మరియు ఉత్పత్తి అంశాలపై శుక్రవారం కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. గత సంవత్సరం రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొన్న ఎరువుల కొరత, సరఫరా లోపాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ పునరుద్ధరణలో మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి ,మంత్రి వివేక్ కీలక పాత్ర పోషించిన విషయాన్ని లేఖ ద్వార గుర్తుచేశారు. అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ తో నేరుగా మాట్లాడి సుమారు 10 వేల కోట్లు రుణమాఫీ చేయించి నట్లు పేర్కొన్నారు.



రామగుండం ఎరువుల కర్మాగారంలో సంవత్సరానికి 13 లక్షల టన్నులు యూరియా ఉత్పత్తి చేయాల్సి ఉండగా కేవలం 9 లక్షల టన్నుల వరకు మాత్రమే ఉత్పత్తి చేస్తుందని ఆరోపించారు. ఆర్ ఎఫ్ సి ఎల్ యూరియా ఉత్పత్తి లో నిర్లక్ష్యగా వ్యవహరిస్తుందన్నారు. నోయిడాలో ఉన్న ఆర్ఎఫ్ సిఎల్ కేంద్ర కార్యాలయాన్ని రామగుండానికి మార్చాలని ఇప్పటికే పలు లేఖలు రాసి డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ద
ఈ విషయంపై కేంద్ర ఎరువుల మంత్రికి ప్రశ్నలు లేవనెత్తినట్లు వివరించారు.ప్లాంట్ తరచూ షట్‌డౌన్‌లు, రిపేర్లు, సాంకేతిక సమస్యలు ఎదుర్కోవడం వల్ల ఉత్పత్తి కి విఘాతం కలుగుతుందని అన్నారు. సమస్యలను పరిష్కరించి ప్లాంట్ లో నిరంతరం యూరియా ఉత్పత్తి కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# బీ.ఆర్.ఎస్, టీడీపీ, సిపిఐ(ఏం) పార్టీలు బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి. మాజీ ఎమ్మెల్యే మెచ్చా



చర్చ:- దమ్మపేట :స్థానిక ఎన్నికల ప్రచారాలు వేడివేడిగా సాగుతున్నాయి ఒకరికి మించి ఒకరు ప్రచారాలు చేసుకుంటూ ముందు దూసుకుపోతున్నారు. దమ్మపేట మండల కేంద్రంలో పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఉపసర్పంచ్ దారా యుగంధర్ సతీమణి దారా రోహిణి పోటీ చేస్తున్నారు. వీరికి ఎలక్షన్ అధికారులు ఉంగరం గుర్తు కేటాయించడం జరిగింది. బీ.ఆర్.ఎస్, టీడీపీ, సిపిఐ(ఏం) పార్టీలు సర్పంచ్ అభ్యర్థిగా దారా రోహిణి ని బలపరచగా అభ్యర్థికి కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని, అలాగే 6 వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న శ్రీ మారం రామకృష్ణ గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేయాలని 6 వార్డులో ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇంచార్జీ మెచ్చ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పీ.టీ.సీ సున్నం నాగమణి, దమ్మపేట మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్య క్షుడు దొడ్డా రమేష్ దమ్మపేట బీ.ఆర్.ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జీ సీనియర్ నాయకులు దారా మల్లికార్జున్ రావు దమ్మపేట మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు సీఐ నాగరాజు





చర్చ:- అశ్వారావుపేట :తెలంగాణా వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండటంతో శుక్రవారం రాష్ట్ర సరిహద్దు ప్రాంతం అశ్వారావుపేట సరిహద్దు చెక్ పోస్ట్ నందు పోలీసులు భారీగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో అనుమానాస్పదంగా వెళ్లే వాహనాలను ఒక్కొక్కటిగా ఆపి ధృవీకరణ పత్రాలు, ప్రయాణ వివరాలు, సరుకు రవాణా వినియోగాలను పూర్తిగా పరిశీలించారు. ఈ తనిఖీలను అశ్వారావుపేట సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగరాజు రెడ్డి స్వయంగా పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడిన ఆయన, ఎన్నికల నియమావళి అమలు విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, అనుమానాస్పద వస్తువులు, నగదు, మద్యం తరలింపులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రొఫెషనల్‌గా, మర్యాదపూర్వకంగా తనిఖీలు నిర్వహించాలని సిబ్బంది కి ఆదేశాలు ఇచ్చారు. అధికారులు ప్రతీ వాహనాన్ని క్రమబద్ధంగా చెక్ చేస్తూ ఆ ప్రాంతంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇలాంటి చెకింగ్‌లు కొనసాగుతాయని సీఐ నాగరాజు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్.ఐ అఖిల, ఎన్నికల అధికారి లక్ష్మయ్య, హెడ్ కానిస్టేబుల్ రమేష్, స్పెషల్ పార్టీ పోలీసులు వెంకట్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.


# ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దండి

- అదనపు కలెక్టర్ అశ్విని
- తానాజీ వాకడే..
- తిమ్మాపూర్ లో పాఠశాలల సందర్శన




చర్చ :- కరీంనగర్ :ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించేది పాఠశాలలలేనని వారి లక్ష్యసాధనకు చిన్నప్పటినుంచి విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. శుక్రవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్, ఉన్నత ఉన్నత పాఠశాలలతో పాటు అంగన్వాడి కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడారు. ఇంగ్లీష్ తెలుగు సబ్జెక్టులను చదివించి వారి నైపుణ్యాన్ని స్వయంగా తెలుసుకున్నారు. తెలుగుతోపాటు ఇంగ్లీషులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మాట్లాడడం నేర్చుకోవాలని విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రీడల్లోను ముందుండాలని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలను అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని చిన్నారులకు తొలిమెట్టు అంగన్వాడి కేంద్రాలేనని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని చిన్నారుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, బోధన స్థాయి గురించి తెలుసుకొని, ప్రధానోపాధ్యాయులకు అదనపు కలెక్టర్ తగిన సూచనలు చేశారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా విద్యార్థులను తయారు చేయాలని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులును గెలిపించండి మాజీ ఎమ్మెల్యే ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు




చర్చ:- ములకలపల్లి :స్థానిక ఎన్నికల వేళ బీ.ఆర్.ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులనే గెలిపించాలని ప్రచారం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కోరారు.
ములకలపల్లి మండలం జగన్నాధపురం, వి.కె రామవరం గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా ర్యాలీలో పాల్గొని జగన్నాధపురం, వి.కె రామవరం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గడ్డం నాతానియేలు, ఊకె అది లక్ష్మి లను కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీను నెరవేర్చలేదు అన్నారు, కెసిఆర్ ప్రభుత్వం గతంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించారని అన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్న సమయంలో రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్, పోడు భూములకు పట్టాలు, అనేక మారుమూల గ్రామాలలో సిసి రోడ్లు తారు రోడ్లు ఏర్పాటు చేశారని అన్నారు. మరల సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాండ్ర రాంబాబు, నందమూరి సురేష్, ఇనుగంటి రాము, నందమూరి మురళి, సిపిఐ నాయకులు జబ్బార్, సమ్మయ్య, కర్ణాటక రమేష్, పలగాని చెన్నకేశవులు, ప్రగడ రమేష్, యాదగిరి, కందుకూరి సత్యనారాయణ, బొంతు నందు, సోహెల్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకం

- శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి
- పెద్దపల్లి డిసిపి బి. రామ్ రెడ్డి



**చర్చ,గోదావరిఖని:** రెండో విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం అంతర్గాం మండలంలో పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ తో కలిసి ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడ గ్రామాలను సందర్శించారు. ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్కడ శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు ,సమావేశాలకు అనుమతి లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రజలు,ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, అంతర్గా%శీ% ఏస్సై వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి "ఆన్ డ్యూటీ" సౌకర్యం

- హర్షం వ్యక్తం చేసిన ఉద్యోగ సంఘాలు

**చర్చ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి:** ఉద్యోగ సంఘాల వినతి మేరకు రెండు లేదా అంతకంటే ఎక్కువ దశల్లో పంచాయతీ ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి పోలింగ్ తదుపరి రోజు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పిస్తూ జిల్లా ఎన్నికల అథారిటీ ఉత్తర్వులు జారీ చేసింది. 11, 14, 17వ తేదీల్లో మూడు దశలలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో ఏవేని రెండు లేదా అంతకంటే ఎక్కువ దశల్లో ఎన్నికల్లో విధులు నిర్వహిస్తేనే ఈ సౌకర్యం వర్తిస్తుంది. 11, 14 తేదీల్లో విధులు నిర్వహించిన వారు 15న, 14, 17న విధులు నిర్వహించిన వారు 18వ తేదీన ఆన్ డ్యూటీ కి అర్హులు. అదేవిధంగా 11, 14, 17న మూడు దశల్లోనూ విధులు నిర్వహించిన వారు 15, 18 న ఆన్ డ్యూటీ కి అర్హత పొందుతారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన సిబ్బందికి ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించడం పట్ల ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ కరీంనగర్ టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళీ చరణ్, ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**చర్చ:- హుస్నాబాద్:**స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో భాగంగా. హుస్నాబాద్ నియోజకవర్గం. ఎల్కతుర్తి మండలం, దామెర గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన... అభ్యర్థి మంకని పద్మ చేరలు (సర్పంచ్), ఉప సర్పంచ్ మద్యే కుమార్ గార్లు వార్డు సభ్యులు కందుకూరి రాజ్యలక్ష్మీరమేష్, పోడేటి స్వరూప వెంకటస్వామి, తోట రవి, చిర్లవంఛ రవి, గొర్రె కుమారస్వామి, గొర్రె అనూషకరుణాకర్, సుఖినే చిరంజీవి గార్ల ఎన్నికైన శుభ సందర్భంగా వారికి శాలువాతో ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేసిన హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ గారు.
ఈ కార్యక్రమంలోమాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాణముల దూసుకెళ్తున్న బంజేరుపల్లి సర్పంచ్ అభ్యర్థి సబిత



**చర్చ:- హుస్నాబాద్:** మండలం బంజరు పల్లె గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బాణాల సబిత ప్రచారంలో దూసుకెళ్తున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తనను ఆశీర్వదించి ఒక అవకాశం ఇచ్చి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు తనని గెలిపిస్తే గ్రామ అభివృద్ధి పాటు అమ్మాయి పల్లెలో పోచమ్మ గుడి నిర్మాణం బంజరుపల్లి స్టేజిపై హనుమాన్ గుడి నిర్మాణం ఆడపిల్ల పుడితే 5000 రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తానని గ్రామాభివృద్ధికి నిరంతరం అందుబాటు లో ఉంటూ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని హామీ ఇచ్చారు.

# అయ్యప్ప స్వామికి మహాపడిపూజ,అభిషేకాలు



**చర్చ డిసెంబరు 12 ఏటూరు నాగారం:**ఏటూరునాగారం మండల కేంద్రం లోని చెల్పక గ్రామంలో బోడ సత్యం గురుస్వామి నివాసంలో శుక్రవారం ఘనంగా అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమం,అభిషేకాలు దేవాలయం అర్చకులు ఆనంద్ పాండే ఘనంగా నిర్వహిం చారు. దేవాది దేవతలకు పూజలు,క ౕలిశ పూజా నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్రమానికి విచ్చేసిన అయ్యప్పస్వామి మాలా దారులకు సత్యం గురు స్వామి బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యం గురుస్వామి మాట్లాడుతూ అందరూ కూడా సుఖ సంతోషాలతో, ఆయురుఆరోగ్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, నివాసంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించానని అన్నారు. స్వామి వారి కరుణా కటక్షాలు కుటుంబ సభ్యులపై ఉండాలని మొక్కుకున్నారు. వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరణ చేసి,అయ్యప్ప కు కుటుంబ సభ్యులు రక రకాల నైవేద్యం సమర్పించారు. భజన కీర్తనలతో, స్వాముల శరణు ఘోష తో గ్రామం దద్దరిల్లిపోయింది. అనంతరం మెట్ల పూజా స్వాములు,విచ్చేసిన గ్రామ భక్తులు కనులారా వీక్షించి,ఆలయ అర్చకులు పాండే పదునెట్టా%శీ%బడి వెలిగించగా కనులారా వీక్షించి ఒక్కసారిగా తన్మయత్వం పొందారు. పునకాలతో మహిళలు దర్శించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గురు స్వాములు పర్వతాల లాలయ్య, బోలుసాని గౌరీ శంకర్, వసంత రమేష్, బొడ శంకర్, అల్లి శ్రీనివాస్, పాపన్న కన్నే స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- ఎమ్మెల్యే విస్తృత ప్రచారం





**చర్చ, సత్తుపల్లి :** సత్తుపల్లి నియోజకవర్గంలో వేంసూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ అని గత రెండు సంవత్సరాల్లో సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్లు ఫ్రీ కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సర్వీసు అనేక అభివృద్ధి ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వచనాలతో పేదలకు సంక్షేమ ఫలాలు ఈ రెండు సంవత్సరాల కాలంలో పేదలకు సమృద్ధిగా అందాయని రానున్న కాలంలో కూడా అనేక అభివృద్ధి ఫలాలు పేదలకు అందుతాయని అందుకే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ప్రజలను కోరారు. మీ అమూల్యమైన ఓటు ముద్ర ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం..

- గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి..
- నూతన సర్పంచులకు ఎమ్మెల్యే విజయరమణ రావు సూచన.





**చర్చ,పెద్దపల్లి:**కాల్వశ్రీరాంపూర్ మండలంలో మొదటి విడత ఎన్నికలలో గెలుపొందిన వివిద గ్రామాల సర్పంచులకు శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో సర్పంచులు, వార్డు మెంబర్లను ఎమ్మెల్యే విజయ రమణారావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సర్పంచులు గ్రామములో వీధిలైట్లు, శానిటేషన్, గ్రామస్తులకు త్రాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గెలిచిన 19 మంది కాంగ్రెస్ సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ సర్పంచుల గెలుపు వెనుక పార్టీ నాయకులు కార్యకర్తల సమిష్టి కృషి మరువలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. బాధ్యతగా పనిచేస్తూ గ్రామలను అభివృద్ధి చేయాలన్నారు. ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేణ సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ద టెండర్ల కమిషన్ కోసం ఏఈ అత్యుత్సాహం



**చర్చ:- హుస్నాబాద్:** ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన పరికరాలపై మున్సిపల్ ఏఈ అధికారి ఇంత నిర్లక్ష్యమా ఇదంతా పెద్ద టెండర్ల కమీషన్ కోసం ఏఈ అత్యుత్సాహం. ప్రజావసరాల కోసం ఉపయోగించే పనులకు ఏఈ పంగం నామం. హుస్నాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కంప్యూటర్స్, ఇతర పరికరాల కోసం కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు గత 11 నెలల క్రితం రూ. 6 లక్షలు మంజూరు చేశారు. దాని కోసం మునిసిపల్ ఏఈ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, ప్రభుత్వ ఆసుపత్రికి కంప్యూటర్స్ అందజేయాలి. కానీ మునిసిపల్ ఏఈ అధికారి టెండర్ పిలిచి, 11 నెలల గడుస్తున్నా ఇంత వరకు ప్రభుత్వ ఆసుపత్రికి కంప్యూటర్స్ అందజేయకపోవడం అధికారులు, కాంట్రాక్టర్ యొక్క నిర్లక్ష్యం, వైఫల్యం కారణంగా ప్రభుత్వం ఆసుపత్రిలోని జనన ధృవీకరణ, మరణ ధృవీకరణ పత్రాలు అందజేయడంలో ఆలస్యం అయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని గౌ. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారు నిధులు కేటాయిస్తే, ఏఈ కాంట్రాక్టర్ మొద్ద నిద్ర పోతూ, తమకు పెద్ద టెండర్ల అయితే కమీషన్ వస్తాది, ఈ చిన్న మొత్తానికి ఏం వస్తుందనే ధోరణితో ఇద్దరు ఉన్నట్టు తెలుస్తోంది. వెంటనే వారం రోజుల్లో గా ప్రభుత్వ ఆసుపత్రికి కంప్యూటర్స్ రీ టెండర్ పిలిచి అందజేయాలని, ఏఈ అధికారి నిర్లక్ష్యానికి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో అధికారులపై చర్యలు తీసుకునేంతవరకు బీజేపీ నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరిస్తున్నాము.

# స్పెషల్ ఇన్ టెన్సీవ్ రివిజన్ ప్రక్రియలో బిఎల్ఓ లు





**చర్చ :- కరీంనగర్ :**స్పెషల్ ఇన్ టెన్సీవ్ రివిజన్ ప్రక్రియలో బిఎల్ఓ లు, సూపర్ వైజర్లు ముఖ్య పాత్ర పోషించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి లో బూత్ లెవల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ఓటర్ల జాబితా ప్రక్రియ, ఓటర్ల వివరాల మార్పు చేర్పుల అప్ డేట్, అర్హులను జాబితాలో చేర్చడం, చనిపోయిన వారి తొలగింపు, వెళ్లిపోయిన వారి ఓటర్ల గుర్తింపు, ఓటర్ల దరఖాస్తు స్వీకరణ, ధృవీకరణ తదితర అంశాలపై బిఎల్ఓ లతో సుదీర్ఘంగా చర్చించారు. బిఎల్ఓ వారిగా వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... స్పెషల్ ఇన్ టెన్సీవ్ రివిజన్ ప్రక్రియలో బిఎల్ఓ లు నిర్లక్ష్యంగా వ్యవహారించరాదని హెచ్చరించారు. ప్రతి ఇంటింటికి వెల్లి ఓటర్ల జాబితాను పరిశీలించి... మరణించిన వారి ఓటర్ల జాబితా నుండి తొలగించేలా చర్యలు తీస్కోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ వారిగా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా తనిఖీ చేసి సరైన జాబితా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన నూతన ఓటర్ల దరఖాస్తులను స్వీకరించి ధృవీకరించాలన్నారు. జాబితాలో ఎలాంటి మార్పు చేర్పులు ఉన్నా పూర్తి చేయాలన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో సేకరించి అధికారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ఓటర్ల గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటర్ల జాబితా ఖచ్చితంగా సమగ్రంగా ఉండేలా చూస్కోవల్సిందిగ బిఎల్ఓల ప్రధాన బాధ్యత అని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ మహేశ్వర్, కొత్తపల్లి ఎమ్మార్వో. వేంకట లక్ష్మీ, రూరల్ ఎమ్మార్వో రాజేష్, అసిస్టెంట్ కమీషన్ దిలీప్, ఎస్ఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్మైల్ ప్రాజెక్టు ఆద్వర్యంలో యాచకులకు పునారావాసం




**చర్చ,గోదావరిఖని:**బిక్షాటన లేని నగరం గా రామగుండం ను తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె. అరుణ శ్రీ కోరారు . స్మైల్ ప్రాజెక్ట్ ( సపోర్ట్ ఫర్ మార్జినలైజ్డ్ ఇండివిద్యువల్స్ ఫర్ లైవ్లిహుడ్ ఎంటర్ ప్రైజెస్ ) నిర్వాహక సంస్థ శ్రీ వినాయక విమెన్ ( అర్బన్ ) త్రిఫ్ట్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటి ఆద్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయ ,సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా అమలవుతున్న ఈ ప్రాజెక్ట్ లో భాగంగా యాచక వృత్తిలో ఉన్న వారిని గుర్తించి పునరావాసం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. రామగుండం నగర పాలక సంస్థ మెప్మా ఆద్వర్యంలో గోదావరి ఖని తిలక్ నగర్ డౌన్ లో స్మైల్ ప్రాజెక్ట్ పునరావాస కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రంలో ఉచిత వసతి , మూడు పూటలా ఉచిత భోజనం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారికి వివిధ అంశాలలో శిక్షణ ఇప్పించడంతో పాటు ఉపాధి కూడా కల్పించడం జరుగుతున్నదని అన్నారు. వికలాంగులు , అనాధలు, నిరాదరణకు గురైన వారు యాచక వృత్తిలో ఉన్నట్లు గమనిస్తే నేరుగా పునరావాస కేంద్రం లో చేర్పించడం , వీలు కాని పక్షంలో కేంద్ర నిర్వాహకుల ఫోన్ నెంబర్లు : 7013584588 , 8639717597 కు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ,
సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక , కమ్యూనిటి ఆర్గనైజర్ ఊర్మిళ , రామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు ,
స్మైల్ పునరావాస కేంద్ర నిర్వాహకురాలు నూనె లతా మోహన్ , నిర్వాహకులు శరత్ మోహన్ , మమత తదితరులు పాల్గొన్నారు.

చర్చ
తెలుగు దిన పత్రిక
శనివారం, డిసెంబర్ 13, 2025



# కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తొలిదశలో గెలిచిన సర్పంచ్ లు వీరే

- మరో 32 స్థానాల్లో అతి తక్కువ ఓట్లతో ఓడిపోయి రెండో స్థానంలో నిలిచిన బీజేపీ బలపర్చిన అభ్యర్థులు
- గతంతో పోలిస్తే అనూహ్యంగా పెరిగిన బీజేపీ
- చక్రం తిప్పిన బండి సంజయ్
- కార్యకర్తలకు అండగా ఉంటూ గెలిచేదాకా అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన బండి
- 2, 3 దశల్లో జరిగే ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న సంజయ్

**చర్చ :- కరీంనగర్ :**కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటింది. కరీంనగర్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీజేపీ బలపర్చిన దాదాపు 50 మంది నాయకులు సర్పంచులుగా గెలిచి రికార్డు సృష్టించారు.
వాస్తవానికి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఈ స్థాయిలో బీజేపీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్న దాఖలాల్లేవు. గత ఎన్నికల్లో 22 మంది మాత్రమే బీజేపీ నుండి గెలిచిన సర్పంచులు ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన తొలి దశ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు 200లోపు పంచాయతీల్లో మాత్రమే గెలుపొందగా, అందులో 50 మంది ఒక్క కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే గెలవడం విశేషం. వీరిలో కొందరు ఇండిపెండెంట్లు పోటీ చేసి గెలిచి ఆ తరువాత బీజేపీలో చేరిన వారు సైతం ఉన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కోసం నిరంతరం పనిచేసే సామాన్య కార్యకర్తలను మాత్రమే బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులుగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కమార్ నిలబెట్టారు. దీనికి ప్రధాన కారణం ఏమిటంటే. బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా గెలించేందుకు సాధారణ కార్యకర్తలు ఊరూరా తిరిగి ప్రచారం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొన్నారు. తన గెలుపుకు కారణమైన కార్యకర్తల రుణం తీర్చుకుంటానని చెప్పిన బండి సంజయ్ తొలి దశ ఎన్నికల్లో సర్పంచ్ బరిలో దిగిన కార్యకర్తలందరికీ ఆర్థిక సాయం అందించారు. కరపత్రాలను ప్రింట్ చేయించి ఆయా గ్రామా లకు పంపించారు. జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా ఇంఛార్జీలను నియమించి కార్యకర్తలను సర్పంచులుగా గెలిపించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయించారు. పలుమార్లు పోలింగ్ బూత్ అధ్యక్షులతో,
మండల,జిల్లా స్థాయి నాయకులతో, పోటీ చేస్తున్న అభ్యర్థులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ పోల్ మేనేజ్ మెంట్ దిశా నిర్దేశం చేశారు.
తొలిదశలో 160 గ్రామాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులను సర్పంచులుగా నిలబెడిత వారిలో దాదాపు 50 మంది గెలిచారు. మరో 36 మంది అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయి రెండో స్థానంలో నిలిచారు. మరో 22 చోట్ల ఉప సర్పంచులుగా ఎన్నికయ్యారు. మరోవైపు ఈనెల 14న రెండో దశ, 17న మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుండటంతో ఆయా ప్రాంతాల్లోనూ బీజేపీ బలపర్చిన అభ్యర్థులను అత్యధికంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలిపించుకునేందుకు బండి సంజయ్ కసరత్తు చేస్తున్నారు.
బీజేపీ బలోపేతం కోసం,
తన గెలుపు కోసం పనిచేస్తున్న ఆయా కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా గెలిపిం చుకోవడం ద్వారా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీని తిరుగులేని శక్తిగా అవతరింపజేసి రాబోయే కాలంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని బండి సంజయ్ భావిస్తున్నారు.
అందులో భాగంగా రెండో, మూడో దఫా ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థుల్లో ఎంత మంది గెలిచే అవకాశాలున్నాయి? ఎన్ని చోట్ల మరింత కష్టపడితే గెలిచే అవకాశముంది? ఏయే గ్రామాల్లో ప్రత్యర్థులకు ధీటుగా ఎన్నికల ప్రచారం చేస్తే, ఆర్థిక సాయం అందిస్తే గట్టెక్కే అవకాశం ఉందనే అంశంపై సర్వే నివేదికలు తెప్పించుకుని అధ్యయనం చేసిన బండి సంజయ్ ఈ మేరకు మండలాలు వారీగా నేతలకు దిశా నిర్దేశం చేస్తున్నారు.
కేంద్ర నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లగా గ్రామాల అభివృద్ధికి నయాపైసా కూడా ఇయ్యకపోవడమే ఇందుకు కారణమని భావించిన ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఇతర పార్టీల అభ్యర్థులు సైతం గెలిచిన తరువాత బీజేపీలోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. బండి సంజయ్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నందున ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్ తోపాటు కేంద్రంతో మాట్లాడి అత్యధిక నిధులను గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకొచ్చే అవకాశముందనే ఉద్దేశంతోనే వారంతా బీజేపీలో చేరి తమ తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని భావిస్తున్నారు. వారిలో పలువురు జిల్లా బీజేపీ నేతల ద్వారా బండి సంజయ్ తో సంప్రదింపులు చేస్తున్నారు. సంజయ్ సైతం... గ్రామాల అభివృద్ధిపై తాను ప్రత్యేక చొరవ తీసుకుని వివిధ రూపాల్లో నిధులు తీసుకొస్తానని పలుమార్లు చెప్పడంతో బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తొలిదశలో గెలిచిన బీజేపీ బలపర్చిన అభ్యర్థులు, ఇండిపెండెంట్ గా గెలిచి బీజేపీలో చేరిన అభ్యర్థుల వివరాలు

### 1.కరీంనగర్ రూరల్ మండలం

1.ముగ్దుంపూర్ మాదాసు శివరామక్రిష్ణ
2.ఎలబోతారం తప్పట్ల రాజు
3. నగునూరు శ్రావణి

### 2.కొత్తపల్లి మండలం

1.ఖాజీపూర్ కోమటిరెడ్డి అంజనీ కుమార్
2.కమాన్ పూర్ మనగొండ మానస ప్రవీణ్

### 3.రామడుగు మండలం

1.కొరటిపల్లి మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్
2.తిరుమలాపూర్ మోడే రవీందర్
3.పందికుంట పల్లి దయ్యాల లత
4. దత్తోజిపేట గంట్ల అంజలి

### 4.గంగాధర మండలం

1.బూరుగుపల్లి దూలం కళ్యాణ్
2.కొండాయిపల్లి మల్యాల వినయ్ సాగర్
3.చర్లపల్లి ఆర్ ఎట్టెపు కనకయ్య
4.చర్లపల్లి ఎన్ ఎడవెల్లి విజయ
5.గోపాలరావుపల్లి గుండెల్లి మల్లేశం పద్మ
6.కాచిరెడ్డి పల్లి కోలా శ్రీనివాస్
7.వెంకటాయిపల్లి గంకిడి చంద్రారెడ్డి
8. ఒద్యారం (గంగాధర మండలం) - ఉమా

### 5.భీమదేవరపల్లి మండలం

1.భీమదేవరపల్లి మాచర్ల కుమారస్వామి
2.రసూల్ పల్లి బోయిని మహేశ్
3. కొత్త కొండ సిద్దమల్ల రమ
4.బొల్లోనిపల్లి బొల్లి మానస
5.మల్లారం తిరుపతి
6.రంగయ్యపల్లి మహేశ్

### 6.కమలాపూర్ మండలం

1.ఉప్పలపల్లి ర్యాకం శ్రీనివాస్
2.పంగిడి పల్లి వలిగే కళ్యాణీ సాంబారావు
3.గుండ్జెడ్ మేకల సుజాత
4.మాదన్నపేట కత్తి రమేశ్
5.దేశరాజుపల్లి మిట్టపల్లి మహేశ్వరి
6. గూనిపర్తి బుర్ర రాధిక
7.కమలాపురం సతీష్
8.గూడూరు కళాధర్
9.శనిగరం రాజు

### 7. వేములవాడ రూరల్ మండలం

1.బొల్లారం సందేసరి సౌజన్య
2.హన్మాజీపేట జంకే మధు
3.ఎదురుగట్ల కటారి సంధ్య

### 8. చందుర్తి మండలం

1. కొత్తపేట బుల్లి నరేష్
2.రామారావుపల్లె నారాగుల గంగస్వామి

### 9.భీమారం మండలం

1.కమ్మరిపేట కోటగిరి రాజగంగు
2.మన్నేగూడెం దుంపెల్లి మనోజ్ రెడ్డి నివేదిత
3.మోత్కురావుపేట ఏనుగుల లచ్చవ్వ

### 10.కథలాపూర్ మండలం

1.బొమ్మెన గుండేటి నాగరాజు
2.గంభీర్ పూర్ గుంటుక మనోహర్
3.పోతారం ధర్మపురి స్వప్న

### 11. కోనరావుపేట మండలం

1.ధర్మారం మిర్యాల్కర్ బాలాజీ
2.అజ్మీరాతండా జయరాం

### 12.మేడిపల్లి మండలం

1.గుండ్లపల్లి తోపారపు శ్రావణి
2.దమ్మన్నపేట తొగరి రాజమణి
3.వల్లంలపల్లి భూమేశ్
4.మాచాపూర్ బోయిని సంజన రఘు
5.కాచారం హైమావతి

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. మొదటి విడత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రెండవ విడతలో ఎటువంటి లోపాలకు తావులేకుండా ఖచ్చితమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి తాగునీరు, భోజనం, విద్యుత్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు మరియు ఇతర ఎన్నికల సామగ్రిని నిర్ణీత ప్రకారం పోలింగ్ కేంద్రాలకు సమయానుసారంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాగ్రి తరలింపుకు అవసరమైన వాహనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, ఏదైనా ఆలస్యం చోటుచేసు కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.
పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహిం చాలన్నారు. ప్రతి ఓటరును రిజిస్టర్‌తో సరిపోల్చి ధృవీకరించిన తరువాతే ఓటు వేయడానికి అనుమతించాలని, దొంగ ఓట్లకు ఎట్టి పరిస్థితుల్లో చోటు ఇవ్వకూడదని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను తప్పనిసరిగా అమలు చేసి, వీడియో కెమెరాలు బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షించే విధంగా అమర్చాలని సూచించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను తరలించేందుకు అవసరమైన వాహనాలు ముందుగానే సిద్ధంగా ఉంచి, నిర్ణీత రూట్‌మ్యాప్ ప్రకారం తరలించాలన్నారు.
కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న జగన్నాథపురం, నరసాపురం, పెద్దిరెడ్డిగూడెం, వినాయకపురం, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట తదితర ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలని ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైనన్ని టేబుళ్లు ఏర్పాటు చేసి ప్రక్రియను సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఆదివారం పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరుగనున్నందున, ఓటర్లలో అవగాహన పెంచేందుకు పంచాయతీ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున పోలింగ్ అనంతరం ర్యాలీలు, విజయోత్సవాలు నిర్వహించేందుకు అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి భోజనం, తాగునీరు, రవాణా వంటి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, రెండవ విడత ఎన్నికలు పూర్తి శాంతి భద్రతల మధ్య జరగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. పోలీసులు, ఎన్నికల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ ముగిశాక కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# మీరు వాడుతున్న తేనె స్వచ్ఛమైనదేనా..లేదా కల్తీ అయిందా..



తేనెను తీసుకోవడం వల్ల మనకు ఎలాంటి ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఎన్నో రకాల విటమిన్లు, మినరల్స్, పోషకాలకు తేనె నిలయం. పలు అనారోగ్యాలను తగ్గించడంలో, శరీరానికి శక్తినివ్వడంలో తేనెకు అధిక ప్రాధన్యత ఉంది. ఆయుర్వేదంలోనూ తేనెను పలు ఔషధాలతోపాటుగా ఇస్తారు. అయితే ప్రస్తుత తరుణంలో తేనె వాడకం ఎక్కువవడంతో వ్యాపారులు దాన్ని కూడా కల్తీ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలకు స్వచ్ఛమైన తేనె ఏదో నకిలీ తేనె ఏదో గుర్తించడం కష్టతరమైంది. అయితే పలు సూచనలు పాటిస్తే నకిలీ తేనెను ఇట్టే గుర్తించవచ్చు. దీంతో ఆరోగ్యంపై ప్రభావం పడకుండా జాగ్రత్తగా ఉండవచ్చు.
నీటిలో కలిపితే..మీరు కొన్న తేనె అసలుదో, నకిలీదో గుర్తించాలంటే దాన్ని ఒక టేబుల్ స్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ నీటిలో వేయాలి. నకిలీ తేనె అయితే వెంటనే నీటిలో కరుగుతుంది. అసలు తేనె గ్లాస్ అడుగు భాగంలోకి చేరుతుంది. అంతే తప్ప నీటిలో అంత త్వరగా కరగదు. అలాగే ఒక కాటన్ బాల్‌ను తీసుకుని దాన్ని తేనెలో ముంచాలి. అనంతరం దానికి అగ్గిపుల్లతో నిప్పు పెట్టాలి. అసలు తేనె అయితే కాటన్ బాల్ మండుతుంది. నకిలీ తేనె అయితే కాటన్ బాల్ మండదు. అదేవిధంగా ఒక తేనె చుక్కను గోరుపై వేసుకోవాలి. ఆ చుక్క గోరుపై అటు ఇటు కదిలితే అది నకిలీ తేనె అన్నమాట. అదే ఆ చుక్క కదలకుండా స్థిరంగా ఉంటే ఆ తేనెను అసలైందిగా భావించాలి.
నురగ వచ్చిందంటే..ఇక సాధారణంగా మొలాసిస్, మొక్కజొన్న పిండి తదితర పదార్థాలను ఉపయోగించి నకిలీ తేనెను తయారు చేస్తారు. ఈ క్రమంలో నకిలీ తేనెను గుర్తించడం చాలా సులభమే అని చెప్పవచ్చు. కొద్దిగా తేనె తీసుకుని దానికి 2, 3 చుక్కల వెనిగర్ ఎస్సెన్స్ కలపాలి. అనంతరం వాటిని బాగా మిక్స్ చేయాలి. ఇలా వచ్చిన మిశ్రమం ఎక్కువగా నురగను విడుదల చేస్తుంటే దాన్ని నకిలీ తేనెగా గుర్తించాలి. ఎందుకంటే నకిలీ తేనె కోసం ఉపయోగించే పదార్థాల్లో చక్కెర కూడా ఉంటుంది. ఇది వెనిగర్‌తో కలిసినప్పుడు నురగలాంటి ద్రవాన్ని ఇస్తుంది. అసలైన తేనె ఇలా నురగను ఇవ్వదు. అలాగే కొద్దిగా తేనెను తీసుకుని బొటనవేలిపై వేయాలి. అనంతరం దాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి. ఆ తేనె చుక్క వేలిపై చుట్టూ విస్తరిస్తే దాన్ని నకిలీ తేనెగా గుర్తించాలి.తేనెకు అసలు ఎక్స్‌పైరీ ఉండదు..
ఇక సాధారణంగా స్వచ్ఛమైన తేనె అయితే అసలు ఎక్స్‌పైరీ ఉండదు. కానీ మనకు మార్కెట్‌లో లభించే తేనెలో కొందరు రసాయనాలు కలుపుతారు. కనుక మనం కొనే తేనెకు ఎక్స్‌పైరీ ఉంటుంది. కానీ సహజసిద్ధంగా కొన్న తేనె అయితే ఎన్ని రోజులు ఉన్నా పాడవదు. రోజులు గడిచే కొద్దీ ఇంకా రుచి పెరుగుతుంది. మార్కెట్‌లో మీరు తేనె కొంటే వీలైనంత వరకు బ్రాండెడ్ కంపెనీలకు చెందిన తేనె
అయితే మంచిది. అది కల్తీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఇలా పలు సూచనలు పాటిస్తే నకిలీ తేనెను
గుర్తించడంతోపాటు దాన్ని కొనకుండా జాగ్రత్త పడవచ్చు.

# అభివృద్ధికి ఐక్యంగా పనిచేయాలని సూచించిన మంత్రి ప్రభాకర్

**చర్చ:- హుస్నాబాద్:** నియోజకవర్గంలో మొదటి దశలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భీమదేవరపల్లి , ఎలకతుర్తి మండలాల సర్పంచ్ లకు ,ఉప సర్పంచ్ లకు ,వార్డు సభ్యులకు అభినందించి సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్
సర్పంచ్ లుగా గెలిపించిన గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా పని చేయాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్.
గ్రామాల అభివృద్ధికి అండగా ఉంటాం గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తామన్న మంత్రి.అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తెలంగాణ గ్రామ పంచాయతీ మొదటి దశ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం లో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ జరిగిందిగెలిచిన సర్పంచ్ లకు ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు
గాంధీజీ కలలు కన్న విధంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి
ప్రజల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికీ తీసుకొచ్చి పరిష్కారం చేసుకోవాలిప్రజా పాలన ప్రభుత్వం లో గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో మంజూరు చేసిందిరెండవ దశ త్వరలోనే ప్రారంభం అవుతాయి
200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం.. ఇంకా ఎవరికైనా రాకపోతే అర్హులకు ఉచిత విద్యుత్ ఇచ్చేలా చేయాలి. అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు ఇస్తున్నాం.. కొత్తగా పేర్లు కూడా చేర్చాం ఇది నిరంతర ప్రక్రియ.నూతన ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలిసన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం
మన నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శంగా స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.కాన్సర్ రాకుండా ప్లాస్టిక్ నిషేధిస్తూ హోటల్ లు ,ప్రతి గ్రామానికి స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.
మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది.
అభివృద్ధికి సంబంధించిన జిల్లా అధికారులను పిలిచి త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తాంకోడ్ ఐపోగానే మీ గ్రామాల



అభివృద్ధికి సంబంధించి నా దగ్గర ఉన్న నిధులు మంజూరు చేస్తాం.భీమదేవరపల్లి లో 15 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.ఎలకతుర్తి లో 11 గ్రామ పంచాయతీ లకు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది.సర్పంచ్ లు పార్టీలకు అతీతంగా గెలిచినప్పటికీ ఆయా పార్టీల
నా నియోజకవర్గం లో 173 గ్రామ పంచాయతీ లకు 16 ఏకగ్రీవంగా గెలిచాడు14 తారీకు చిగురు మామిడి ఎన్నికలు ఉన్నాయి17 హుస్నాబాద్, కోహెడ అక్కన్న పేట ,సైదాపూర్ మండల ఎన్నికలు జరుగుతాయి.మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది.మిగిలిన మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండిగౌరవ ముఖ్యమంత్రి గారు కేబినెట్ మంత్రులు అహర్నిశలు కష్టపడుతున్నాం.కళ్యాణ లక్ష్మి గతంలో ఉన్న ఏ ఒక్క పథకం తీసేయకుండా కొనసాగిస్తున్నాం
తెలంగాణ అక్కా చెల్లెలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.మహిళలను బస్సులకు యజమానులు చేశాం.
సన్న వడ్లు కు బోనస్ ఇస్తున్నాం.. రైతు భరోసా,రైతు రుణమాఫీ చేశాం.హుస్నాబాద్ అంటే రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా మీ గౌరవం పెరిగేలా చేస్తా అని చెప్పా..ఆ ప్రయత్నాలు కొనసాగిస్తున్న.



శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్,బాసర ట్రిపుల్ ఐటీ బ్రాంచ్,కరీంనగర్ , జనగామ అక్కన్న పేట నాలుగు లైన్ల రోడ్డు ,250 పడకల ఆసుపత్రి, ఎల్లమ్మ చెరువు అభివృద్ధి ,మహా సముద్రం గండి , సర్వాయి పాపన్న కోట అభివృద్ధి చేస్తున్నాం.
మీరు నాకు మరింత బలాన్ని చేకూర్చండి.మీరు ఆశీర్వదించండి.. మాకు బలాన్ని ఇవ్వండి.నా తరుపున మీకు లేఖలు పంపించడం జరిగింది.. అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. అన్ని రంగాల్లో నెంబర్ ఉండేలా కృషి చేస్తున్నాంగౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసుకొని ఈ ప్రాంతానికి నీళ్ళు అందిస్తాం.వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాం.
నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మేము కలిసి గ్రామాల అభివృద్ధికి పని చేస్తాం.నా నియోజకవర్గంలో ఉన్న 173 మంది సర్పంచ్ లకు పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ప్లాన్ ఆఫ్ యాక్షన్ పై శిక్షణ ఉంటుంది
శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు కేటాయించండి.దానికి సంబంధించిన నివేదిక తయారు చేయాలని వైస్ చాన్సలర్ ను కోరుతున్నజిల్లా మంత్రులం కలిసి ముఖ్యమంత్రి గారిని కోరుతాం.

# అడుగడుగునా అవినీతి ఏటూరు నాగారం గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారుల చేతివాటం

- రెండు సంవత్సరాల ఇంటి పన్ను చెల్లిస్తే ఒక్క సంవత్సరం కు మాత్రమే రసీదు ఇస్తున్న వైనం
- షాప్ లైసెన్స్ కావాలంటే వేల ల్లో చెల్లించాల్సిందేనా ప్రశ్నిస్తే బెదిరింపులు
- నూతన సర్పంచ్ పాలన లో గ్రామపంచాయతీ లోని అవినీతి ప్రక్షాళన జరిగినా
- స్థానికుల నుండి తీవ్ర ఆరోపణలు...

**చర్చ క్రైమ్ బ్యూరో డిసెంబరు 12: (ఏటూరు నాగారం) :**ఏటూరు నాగారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం అవినీతి రాజ్యమేలుతోందని లంచాలకు అడ్డాగా మారిందని గ్రామస్తులు




బాహటంగానే చర్చించుకుంటున్నారు. ఇంటి పన్ను కోసం వెళితే చాలు పాత బకాయి ఉందంటూ, రెండు మూడు సంవత్సరాలకు బకాయిలు కట్టించుకొని కేవలం ఒకే సంవత్సరానికి రసీదులు ఇస్తున్నారనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒకవేళ ఇంటి పన్ను వారసత్వపరంగా తండ్రి నుండి కొడుకుకు, లేదా భర్త నుండి భార్యకు మార్చాలన్నా, కొత్తగా నిర్మించుకున్న ఇంటిని గ్రామపంచాయతీ రిజిస్టార్లో చేర్చాలన్న సరే అందుకుగాను 10 వేల నుండి 20వేల వరకు డిమాండ్ చేస్తూ ముక్కు పిండి వసూలు చేస్తున్నారని పలువురు వాపోతున్నారు.
వేల రూపాయలు దండుకుంటూ రసీదులు మాత్రం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. నూతన సర్పంచ్ పాలనలో ఐనా ఏటూరు నాగారం గ్రామపంచాయతీ లోని అవినీతి ప్రక్షాళన జరిగేనాగ్రామపంచాయతీలో అవినీతి రాజ్యమేలుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ పని మీద వెళ్లినా చాలు పైసా చెల్లించాల్సిందే అనే విధంగా స్థానిక కార్యాలయం సిబ్బంది అధికారులు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదో ఒక కారణం చెప్పి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వాపోతున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పాలనలో అయినా గ్రామపంచాయతీలో




జరిగే అవినీతిపై ఉక్కుపాదం మోపి ప్రక్షాళన దిశగా అడుగు వేస్తారా అని ? వేచి చూస్తున్నారు.

# సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

**హైదరాబాద్, డిసెంబర్ 12:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో (శుక్రవారం) జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించ కపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు విచారణ కొనసాగుతోంది. ఈ ఏడాది మే 29



నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణలోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించనుంది. ఆ తరువాత చర్యలు తీసుకోవాలనే దానిపై ఉన్నతన్యాయస్థానం కీలక

# జేఎన్టీయూలో కీచక ప్రొఫెసర్ గెస్ట్ ఫ్యాకల్టీపై పలుమార్లు

**హైదరాబాద్, డిసెంబర్ 12:** నగరంలోని జేఎన్టీయూలో దారుణం చోటు చేసుకుంది. గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ లైంగిక దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒకే సామాజిక వర్గం అంటూ నమ్మించి మరీ బాధితురాలిని ప్రొఫెసర్ వంచించాడు. ఉద్యోగం నుంచి తీసేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతూ.. భయపెడుతూ పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. చివరకు బాధితురాలి



కాపురాన్ని కూడా కూల్చేశాడు కీచక ప్రొఫెసర్. వర్క్ ఉందంటూ బాధితురాలిని అర్ధరాత్రి వరకు తనతోనే ఉంచుకున్నాడు ప్రొఫెసర్. దీంతో భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో బాధితురాలు ఒంటరిగా ఉంటోంది. అంతేకాకుండా ఆమె ఒంటరితనాన్ని అవకాశంగా మలుచుకుని శారీరకంగా, మానసికంగా ప్రొఫెసర్ మరింతగా వేధింపులకు గురిచేశాడు. తన ఛాంబర్‌లో కూడా బాధితురాలిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. రోజు రోజుకు ప్రొఫెసర్ వేధింపులు అధికమవడంతో బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ప్రొఫెసర్ వేధింపులు భరించలేక పోలీసులను ఆశ్రయించింది. దీంతో నిందితుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రముఖ విశ్వ విద్యాలయంలో జరిగిన ఈ ఘటనపై విద్యార్థులు, ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# రేవంత్, మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ రాచకొండ సీపీ కీలక ఆదేశాలు

**హైదరాబాద్, డిసెంబర్ 12:** సీఎం రేవంత్ రెడ్డి మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. ఉప్పల్ స్టేడియం వేదికగా జరుగనున్న ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఫుట్ బాల్ మ్యాచ్ టికెట్లు కూడా హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. రేవంత్, మెస్సీ మ్యాచ్ నేపథ్యంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచే ఈవెంట్ ఇది అని అన్నారు. (శనివారం) 7 గంటల నుంచి ఎనిమిది గంటల వరకు మ్యాచ్ జరుగనుందని.. మ్యాచ్ సందర్భంగా అందరూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. స్టేడియం దగ్గర పాసులు అమ్మబ డవని. ఇప్పటికే ఆన్‌లైన్‌లో పాసులను విక్రయించినట్లు చెప్పారు. పాసులు లేని వారు స్టేడియం వద్దకు రావద్దన్నారు. మెస్సీకి కేటగిరి భద్రత ఏర్పాటు చేశామని.. గ్రీన్ చానెల్ ద్వారా మెస్సీ ప్రయాణం చేస్తారని వెల్లడించారు. మ్యాచ్ లైవ్ టెలికాస్ట్ ఉంటుందని.. టికెట్స్ లేని వారు ఇంట్లో ఉండి



టీవీలో చూడాలని కోరారు. మ్యాచ్‌కు వచ్చే వారు మూడు గంటల ముందే స్టేడియంకు చేరుకోవాలని... ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించమని స్పష్టం చేశారు. మ్యాచ్ కోసం వచ్చే వారు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత వాహనాలు తీసుకురావడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం 34 ప్రాంతాల్లో తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఈవెంట్ సక్సెస్ అవ్వడానికి అందరి సహకారం అవసరమని సీపీ చెప్పారు. ఎవరైనా అనుమతి లేకుండా మెస్సీ ని కలవాలి అని ప్రయత్నం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 3000 మంది పోలీ సులు మ్యాచ్ కోసం భద్రత విధుల్లో ఉంటా రన్నారు. డ్రోన్ల ద్వారా మ్యాచ్‌ను, భద్రతను పర్య వేక్షిస్తామన్నారు. 450 కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని.. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. మఫ్టీలో కూడా అధికారులు ఉంటూ ఎప్పటి కప్పుడు ప్రేక్షకుల కదలికలపై నిఘా పెడతారని వెల్లడించారు. నిషేధిత వస్తువులు స్టేడియం లోపలికి తీసుకు రావద్దన్నారు. మ్యాచ్ చూడటం కోసం వచ్చే మహిళా ప్రేక్షకుల కోసం షి టీమ్స్ కూడా అందుబాటులో ఉంటాయని రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు.

## రాఘవపురంలో బీఆర్ఎస్ జెండా ఎగరాలి



**బీబీనగర్, డిసెంబర్ 12 :** రాఘవపురంలో బీఆర్ఎస్ జెండా ఎగరాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీబీనగర్ మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బండారు శంకర్ గౌడ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండారు శంకరయ్యగౌడ్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మితే గ్రామ అభివృద్ధి ఆగిపోతుందన్నారు. ప్రజల కోసం పని చేసే అభ్యర్థిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో సీఎంగా కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన అనేక అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజలందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడం బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు మాజీ సభ్యురాలు గుంటిమీది భాగ్యమ్మ దయాకర్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జక్కి నగేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బియ్య కిశోర్ గౌడ్, నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అశోక్, సుర్వి బస్వరాజు గౌడ్, శివగోని రంగయ్య, ఒంగరి రమేశ్, బండారి ఆనంద్ గౌడ్, బండారి రాఘవేంద్ర గౌడ్, దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, అంబటి పరశురాం, జిల్లా నాయకులు కుతాడి సురేశ్, హరీశ్, వెంకటేశ్, మనోహర్ పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై ఫిర్యాదుల వెల్లువ

**హైదరాబాద్:** డివిజన్ల పునర్విభజనకు సంబంధించి జీహెచ్ఎంసీకి(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. రెండు రోజుల్లోనే ఏకంగా 320 వరకు స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. కొత్త హద్దులతో కూడిన పటాలు ఇవ్వకుండా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఆహ్వానించడం ఏంటని బీజేపీ, ఎంఐఎంలతో పాటు అధికార పార్టీ కాంగ్రెస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో బల్దియా అధికారులు ఓ కీలక నిర?యాన్ని తీసుకున్నారు. ఆన్‌లైన్‌లో డివిజన్ల హద్దుల వివరాలతో పాటు మరికొంత సమాచారాన్ని అందుబాటులోకి ఉంచాలని నిర?యించారు. మరోవైపు కొన్ని డివిజన్ల పేర్లు, హద్దులను మార్చాలని గురువారం ఉన్నతాధికారులు ఏకాభిప్రాయానికొచ్చారు. పునర్విభజన సరిగా కాలేదు : బల్దియా అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను ఏమాత్రం పట్టించుకోకుండా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను విభజించారని, డివిజన్‌కు పక్కనే ఉన్న గగన్‌పహాడ్ గ్రామాన్ని 5 కి.మీ. దూరంలోని రాజేంద్రనగర్ డివిజన్‌లో కలిపారంటూ మైలార్‌దేవ్‌పల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు ధనుంజయ కమిషనర్ ఆర్వీ.కర?న్‌కు ఫిర్యాదు చేశారు. తమ డివిజన్‌లో గతంలో లక్ష జనాభా ఉండేదని, ఇప్పటికీ 70 వేల జనాభాతో ఉంచేశారని, పునర్విభజన సరిగా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీరాలం చెరువుకు దిగువ భాగంలో ఉండే ప్రాంతాలకు, నేషనల్ హైవేకు అవతలి వైపు ఉన్న కాలనీలను కలిపి కిషన్‌బాగ్ డివిజన్‌ను



ఏర్పాటు చేశారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ విషయంలో మాత్రం జాతీయ రహదారిని హద్దుగా తీసుకున్నామనే అధికారుల తీరుపై నిరసన చేపడతామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి ప్రాంతాన్ని సులేమాన్‌నగర్ డివిజన్‌లో కలపడంపై స్థానికులు అధికారులపై అసంత ృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఎక్కువ ఫిర్యాదులు పేర్లపైనే : చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని లలితాబాగ్ డివిజన్, యాకుత్‌పుర నియోజకవర్గంలోని హరిబౌలి, చార్మినార్ నియోజకవర్గంలోని డివిజన్ల హద్దులు, పేర్లను మార్చాలంటూ ఎంఐఎం నేతల నుంచి బల్దియాకు 18 ఫిర్యాదులందాయి. సికింద్రాబాద్‌లోని అడ్డగుట్ట, ఎల్బీనగర్‌లోని హైకోర్టుకాలనీ, ఉప్పల్‌లోని చక్రిపురం కాలనీల పేర్లను మార్చాలని నేతలు కోరుతున్నారు. దాదాపు 20 డివిజన్లకు 60–80వేలు, కనిష'ంగా 20వేలు గరిష'ంగా 80వేల జనాభాతో సరిహద్దులను నిర?యించారు. ఈనెల 16న జీహెచ్ఎంసీ పాలకమండలి సమావేశం : డివిజన్లలో కొన్ని ప్రాంతాల విలీనంపై చర్చించేందుకు, కార్పొరేటర్ల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఈనెల 16వ తేదీన పాలకమండలి సమావేశం నిర్వహించనున్నారు. కార్పొరేటర్ల అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేస్తామని అధికారులు చెబుతున్నారు. డిసెంబరు 17తో అభ్యంతరాలపై గడువు ముగియనుంది. 18న డివిజన్ల పునర్విభజనకు తుది ఆమోదం తెలపాలని బల్దియా లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త డివిజన్లపై అభ్యంతరాలతో వరుస కట్టిన నేతలు : చార్మినార్ జోన్‌లోని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో డివిజన్ల పునర్విభజన ప్రక్రియ సరిగా జరగలేదంటూ అక్బరుద్దీన్ ఒవైసీతోపాటు ఇతర ఎంఐఎం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ బేగ్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ.కర?న్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా, సూచనలు తీసుకోకుండానే హద్దులను నిర?యించారంటూ వారు అభ్యంతరం తెలిపారు. క్షేత్రస్థాయిలో తిరిగితేనే బౌండరీలు తెలుస్తాయని, గూగుల్ పటాలను చూస్తూ ఆన్‌లైన్‌లో డివిజన్ల హద్దులను నిర?యించినట్లయితే సమస్యలు తప్పవని ఓ నేత కమిషనర్‌ను కలిసిన అనంతరం తెలిపారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

**హైదరాబాద్ :** బాగ్ లింగంపల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో పలువురు విద్యార్థులు తీవ్ర అస్వస్థత గురయ్యారు. పాఠశాల సిబ్బంది వైద్య చికిత్స నిమిత్తం కింగ్ కోఠి హాస్పిటల్‌కు తరలించారు. 16 మంది విద్యార్థులు కింగ్ కోటి హాస్పిటల్‌కు తరలించగా, మరో ఆరు మందిని నిలోఫర్ హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించారు. కాగా, ఈ విషయంపై కింగ్ కోఠి మెడికల్ సూపరింటెండెంట్సంతోష్ స్పందించారు. విద్యార్థులు రాత్రి వారు తిన్న ఆహారం కలుషితం




కావడం వల్ల వాంతులు, విరోచనాలు, కడుపునొప్పితో బాధపడుతున్నారు. డీహైడ్రేషన్ కారణంగా పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. ఇప్పుడు అందరి కండిషన్ స్టేబుల్‌గా ఉందని, పిల్లల ఆరోగ్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

# కేబినెట్ హోదాలపై పిల్ హైకోర్టు కీలక ఆదేశాలు


**హైదరాబాద్, డిసెంబరు12:** కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో సహా కొందరికీ కేబినెట్ హోదా కల్పిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఓ జీవో ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత ఏరోళ్ల శ్రీనివాస్ తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిల్‌పై శుక్రవారం విచారణ జరిగింది. కాంగ్రెస్ నేతలు కేశవరావు , పోచారం శ్రీనివాసరెడ్డి , సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, చిన్నారెడ్డిలతోపాటు మరో తొమ్మిది మందికి కేబినెట్ హోదా చట్ట విరుద్ధమని పిటిషన్‌లో ప్రస్తావించారు. రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పడంతో చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మాత్రమే కేబినెట్ హోదా ఇవ్వాలని వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి,




మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా ఉంటుందని వివరించారు ఏరోళ్ల శ్రీనివాస్. రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసి పుచ్చి ఓ నెంబర్ కేటాయించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2017లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేశారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వేసిన పిల్‌తో పాటు బీఆర్ఎస్ పిటిషన్లను కలిపి వచ్చే వారంలో విచారణకు తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది తెలంగాణ హైకోర్టు.

# గ్రామాల్లోని అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే

**పెన్‌పహాడ్, డిసెంబర్ 12 :** రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెన్‌పహాడ్ మండలం భక్తలాపురం, చీదేళ్ల గ్రామాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు జట్టుకొండ యమున గణేష్, జూలకంటి ప్రమీల వెంకట్ రెడ్డికి మద్ధతుగా నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ పాలనలో అన్నీ అమ్మకాలు, అరాచకాలే అన్నారు. మళ్లీ



వచ్చేది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. రాబోయే రెండేళ్లు చేస్తారనే నమ్మకం ఎవ్వరికీ లేదు అని, ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు, కేసీఆర్ ఇచ్చిన పథకాలే సక్కగ ఇవ్వలేక సగం ఎగగొట్టారని దుయ్యబట్టారు. ఐదు విడతల రైతు బంధులో ఎంతో మందికి రెండు విడతలే పడ్డట్లు వెల్లడించారు. వడ్లకు బోనస్, తులం బంగారం, మహిళలకు రూ.2,500, పెన్షన్ల పెంపు ఇలా అన్నీ మోసాలే అని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇండ్లను నమ్ముకుంటే ఉన్న ఇల్లు పీకి పందిరేసినట్లే అన్నారు. కేసీఆర్ నిర్మాణాలు చేపట్టి అందరిలో ఆనందం నింపితే. రేవంత్ కూల్చివేతలతో అందర్నీ కన్నీళ్లు పెట్టించిండన్నారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు.. కొట్లాటలే అన్నారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ చిల్లర మూకలకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా నిలబడి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చెర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నెమ్మాది కృష్ణ, నెమ్మాది గంగారపు శ్రీను పాల్గొన్నారు

# తెలంగాణకు శుభవార్త చెప్పిన కేంద్రం కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దేశవ్యాప్తంగా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలలో అత్యంత ముఖ్యమైనది.. దేశవ్యా ప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం. ఈ ప్రతిపాదనలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తూ కేంద్రం అదనపు చేయూతను అందించింది. ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు ఈ నాలుగు కొత్త పాఠశాలలు తోడవడంతో, రాష్ట్రంలో మొత్తం కేంద్రీయ విద్యాలయాల సంఖ్య 39కి చేరుకు ంది. ఈ కొత్త విద్యాలయాలు ముఖ్యంగా వెనుకబడిన, మారు మూల ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్న ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు ఇలా ఉన్నాయి. అందులో ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలో ఉంది. ఇక్కడ కేంద్రీయ




విద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి మెరుగైన ప్రాథమిక, సెకండరీ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుంది. మరొక కేంద్రం ములుగు జిల్లా పరిధిలో ఏర్పాటు. ఇది గిరిజన ప్రాంతం కావడంతో.. ఇక్కడి విద్యార్థులకు కేంద్ర విద్యా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య లభిస్తుంది. జగిత్యాల జిల్లా – చెల్గల్, వనపర్తి జిల్లా – నాగవరం శివార్ లో కూడా వీటిని విద్యాలయాల మంజూరుతో పాటు.. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణలో విద్యా రంగం బలోపేతం కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారీగా నిధులను కేటాయించింది. నూతన విద్యా విధానానికి అనుగుణంగా తెలంగాణలో పీఎం–శ్రీ పాఠశాలల అభివృద్ధికి కూడా కేంద్రం నిధులు మంజూరు చేయగా.. దీని ద్వారా కేంద్ర విద్యా సంస్థల విస్తరణ ద్వారా, విద్యార్థులు తమ సొంత ప్రాంతా ల్లోనే మెరుగైన ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం అవుతు ంది. ఇవి కాకుండా.. కేంద్ర కేబినెట్ సమావేశంలో 2027 జనగణన , మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మార్పు వంటి కీలక నిర్ణయాలపై కూడా చర్చించారు.

# టీడీపీ నేత సంచలన కామెంట్స్ జగన్ ఏపీ మాఫియా డాన్



**అమరావతి:** 'జగన్ ఆంధ్ర గూండారాజ్ మాత్రమే కాదు... మాఫియా డాన్ కూడా' అని టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్ విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'బోరుగడ్డ అనీల్ రాష్ట్రం కోసమో, దేశం కోసమో పనిచేసిన వ్యక్తి కాదు. కేవలం ఓ రౌడీషీటర్. అలాంటి వ్యక్తిని బెయిల్‌పై జగన్ బయటకు తీసుకొచ్చి అంత ప్రేమ చూపడంలో మర్మం ఏమిటో? తల్లి చెల్లి అని తేడా లేకుండా బూతులు మాట్లాడే వ్యక్తిని బెయిలుపై బయటకు తీసుకురావాల్సిన అవసరం ఏమిటో జగన్ చెప్పాలి' అని రాజేశ్ డిమాండ్ చేశారు.డ్రగ్స్ ముఠాకు జగన్ అండ: మేడారాష్ట్రంలో డ్రగ్స్ ముఠాలను జగన్ పెంచి పోషిస్తున్నారని టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి విమర్శించారు. '2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్‌ను విచ్చలవిడిగా సరఫరా చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వైసీపీ విద్యార్థి విభాగం నాయకుడు కొండారెడ్డి డ్రగ్స్ కేసులో పట్టుబడితే ఏదో చిన్న పిల్లాడు తెలియక చేశాడని జగన్ మాట్లాడారు. ఆయన డ్రగ్స్ ముఠాలకు ఏ స్థాయిలో సహకరిస్తున్నారో తెలుసుకోవడానికి ఆ మాటలే నిదర్శనం' అని మేడా అన్నారు.

# కడప కొత్త మేయర్‌పై ఫ్లెక్సీల కలకలం



**కడప, డిసెంబర్ 12:** కడప మేయర్‌గా పాకా సురేష్ ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే తొలిరోజే కొత్త మేయర్‌కు చేదు అనుభవం ఎదురైంది. మేయర్ సురేష్‌కు వ్యతిరేకంగా నగరంలో కొందరు వ్యక్తులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం కలకలం రేపుతోంది. ఫ్లెక్సీలో మేయర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మన కడపకు ఇదేమి కర్మ.. సిగ్గు సిగ్గు అంటూ ఫ్లెక్సీలో రాతలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఫ్లెక్సీలు నగరంలో చర్చనీయాంశంగా మారాయి.అంతేకాకుండా.. తన సొంత ఇంటి పన్ను చెల్లించకుండా కార్పొరేషన్ ఆదాయానికి సురేష్ గండి కొట్టారంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జగన్ ప్రభుత్వంలో కార్పొరేటర్‌గా ఉండి 1.లక్షా 26 వేలు పైచిలుకు ఇంటి పన్ను చెల్లించకుండా ఎగ్గొట్టారంటూ ఫ్లెక్సీలో రాశారు. అయితే ఈ ఫ్లెక్సీలపై మేయర్ అనుచరులు తీవ్ర ఆగ్రహం, అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే నగరంలో వెలసిన ఫ్లెక్సీలను మేయర్ అనుచరులు తీసివేశారు. అసలు ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేశారనే దానిపై ఆరా తీస్తున్నారు.కాగా.. నిన్న కడప కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలో మేయర్‌గా పాకా సురేష్‌ను వైసీపీ కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణలో ఎన్నిక జరుగగా.. మేయర్ అభ్యర్థిగా పాకా సురేష్ అభ్యర్థిత్వాన్ని వైసీపీ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, షఫీలు బలపరిచారు. దీంతో పాకా సురేష్ ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు.

# దామినేడులో శాప్‌కు భారీగా భూమి కేటాయింపు



**తిరుపతి,డిసెంబర్ 12:** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం క్రీడా అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. తిరుపతిలోని దామినేడు వద్ద ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)కు 28.37 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతిలో క్రీడ అభివృద్ధికి భూమిని కేటాయించాలని గతంలో సీఎం చంద్రబాబుని శాప్ చైర్మన్ రవి నాయుడు కోరిన సంగతి తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ.. తిరుపతిని స్పోర్ట్స్ కేంద్రంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. అతి త్వరలోనే స్పోర్ట్స్ సిటీని నిర్మాణానికి శ్రీకారం చేపడతామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ సిటీకి భూమిని కేటాయించినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్‌తోపాటు క్యాబినెట్ సభ్యులకు రవి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీలో భారీ పేలుడు




**విశాఖపట్నం (గాజువాక), డిసెంబరు12:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని డంప్‌యార్డులో (శుక్రవారం) భారీ పేలుడు సంభవించింది. (లేడర్ రిపేర్ షాప్) డిపార్ట్‌మెంట్‌లో మంటలు వ్యాపించాయి. డిపార్ట్‌మెంట్‌లో హార్ట్‌మెటల్ వంపడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. పేలుడు ధాటికి భారీగా శబ్దం వచ్చింది. భారీ పేలుడుతో పరుగులు తీశారు కార్మికులు.ఈ ఘటనతో కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యాజమాన్యం వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కార్మికులను దూరంగా యాజమాన్యం పంపించి వేసింది. మంటలు వెంటనే ఫైర్ సిబ్బంది ఆర్పి వేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది.

# జగన్ హయాంలోనే రథాలు తగలబెట్టడం, దేవాలయాలపై దాడులు



**ఢిల్లీ, డిసెంబరు12:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 2019 నుంచి 2024 వరకు హిందూ వ్యతిరేక ప్రభుత్వం రాజ్యంమేలిందని ధ్వజమెత్తారు.అందుకు నిదర్శనం రథాలు తగలబెట్టడం , హిందూ దేవాలయపై దాడి చేయడమని చెప్పుకొచ్చారు. ఆలయాన్ని అడ్డంపెట్టుకుని అపచారాలు, అవినీతికి పాల్పడ్డారని ఫైర్ అయ్యారు.ధనార్జన క్షేత్రంగా మార్చారు.జగన్ హయాంలో ధార్మిక క్షేత్రాన్ని ధనార్జన క్షేత్రంగా మార్చారని ఆరోపించారు. ధర్మకర్త మండలి, అధ్యక్షులు, అధికారులు స్వామి వారి పవిత్రను దెబ్బతీశారని విమర్శలు చేశారు. తమ ప్రభుత్వంలో తిరుమల వేంకటేశ్వర స్వామివారి ప్రసాదం లడ్డూని భక్తులందరూ ఎంతో సంతోషంగా తీసుకొంటున్నారని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో లడ్డూపైన పొరలు వచ్చేవని... సరిగా రాకపోవడం వాసన వచ్చేదని తెలిపారు. ఈ అంశాన్ని గతంలో టీటీడీ చైర్మన్‌కి చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు.చిన్న దొంగతనమా..?'అపచారం,అవినీతి అక్రమాలకు టీటీడీని గత వైసీపీ పాలకులు వాడుకున్నారు. రవికిరణ్ అనే అతను పరకామణి (డాలర్లు) దొంగలిస్తే చిన్న దొంగతనమని జగన్ అంటున్నారు... అసలు ఆయనకు బుద్ధి ఉందా..?. అదే ఆయన దేవుడు దగ్గర జరిగి ఉంటే ఇలానే స్పందించే వారా..?. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణకు ఆదేశిస్తే పోలీసు అధికారులను ఒత్తిడికి గురి చేశారాని చెబుతున్నారు. ఏవీఎస్ఓ అధికారి సతీశ్ కుమార్ మ ృతిచెందిన విధానం అందరూ చూశారు. టీటీడీలో దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తి నుంచి జగన్ రెడ్డి రూ.14 కోట్ల ఆస్తులను రాయించుకున్నామని చెప్పారు. దొంగతనాన్ని, గిప్టుగా చేశారు . కరుణాకర్ రెడ్డి నేను ఉప్పు, నిప్పు అని చెబుతుంటారు..... ఆరోజు ఎందుకు ప్రశ్నించలేదు. నిందితుడు రవికుమార్ ఒక నెల ముందే తన ఆస్తులను టీటీడీకి రాసిస్తామని చెప్పారు . ధార్మిక క్షేత్రంలో దాపరికాలు చేశారు. విజువల్స్ ఎక్కడ..?' రవికుమార్ డాలర్లను దొంగలించిన సమయంలో విజువల్స్ ఎక్కడికి వెళ్లాయి. ఆ విజువల్స్ ఏమయ్యాయి జగన్ రెడ్డి. వీడియో ఏమైందనే దానిపై నేను హైకోర్టులో పిటిషన్ కూడా నమోదు చేశాను. ఈ సందరరేగా జగన్ రెడ్డిని మూడు ప్రశ్నలు అడుగుతున్నాను. పోలీసుల నుంచి ఒత్తిడి వచ్చిందని చెప్పారు, ఎవరా పోలీసులు.. ?. గత పాలనలో ఐపీసీ సెక్షన్లు నడవలేదు. వేంకటేశ్వర స్వామి భక్తులు ఎవరు ఆందోళన చెందొద్దు. గత ప్రభుత్వం చేసిన తప్పు ను సరిదిద్దుకుంటూ తాము ముందుకు వెళ్తున్నాం. కూటమి ప్రభుత్వంలో భక్తులందరూ సంతోషంగా స్వామివారి దర్శనం చేసుకోవాలి'.

# మహిళా అంధ క్రికెటర్ల విజయం దేశానికే గర్వకారణం: డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి, డిసెంబర్ 12:** ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. (శుక్రవారం) మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టెన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారికి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# విశాఖకు 5 లక్షల ఐటీ ఉద్యోగాలే లక్ష్యం




**విశాఖపట్నం, డిసెంబర్ 12:** అంతర్జాతీయ స్థాయి దిగ్గజ ఐటీ కంపెనీ విశాఖలో అడుగుపెట్టడం చారిత్రాత్మక మైలురాయి అని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు విశాఖలో కాగ్నిజెంట్ సహా 9 ఐటీ కంపెనీల శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. విజన్ వాస్తవ రూపం దాలిస్తే కాగ్నిజెంట్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలుగా మారతాయన్నారు. 2025 దావోస్‌లో కలిసి కాగ్నిజెంట్‌ను విశాఖకు ఆహ్వానించామని.. ఇప్పుడు మళ్లీ దావోస్‌కు వెళ్లకముందే ఆ సంస్థ ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించిందని తెలిపారు. నూతన కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసిందని అన్నారు.ప్రోత్సాహకంగా ఎకరా భూమిని 99 పైసలకు ఇస్తామని వారికి హామీ ఇచ్చామని.. ఆ మేరకే వారికి భూమి ఇచ్చామని వెల్లడించారు. సీఎం చంద్రబాబుకు 11 నెలలు అంటే సుదీర్ఘ కాలం అని.. ఆయనకు రియల్ టైమ్‌లో నిర్ణయాలు జరగాలని ఆశిస్తారని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు కేబినెట్‌లో మంత్రులందరం స్వేచ్ఛగా రాష్ట్ర అభివృద్ధికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. విశాఖపట్నం ఐటీ, జీసీసీ కేంద్రంగా మారుతుందని.. విశాఖ ఎకనామిక్ రీజియన్ కూడా ఈ ప్రాంత అభివృద్ధిని మారుస్తుందని పేర్కొన్నారు. వై నాట్ వైజాగ్ అనే ప్రశ్న ఉదయించేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమల్ని ఈ ప్రాంతానికి ఆహ్వానిస్తున్నామన్నారు.ఆర్సెలార్ మిట్టల్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఈ ప్రాంతానికి వస్తోందని మంత్రి తెలిపారు. గతంలో హైదరాబాద్‌లో ఊరు చివరగా జూబ్లీహిల్స్ చెక్ పోస్టు ఉండేదని... ఇప్పుడు అక్కడ చెక్ పోస్టు కాదు అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలకు ప్రతీకగా మెట్రో స్టేషన్ ఉందన్నారు. తమ ముఖ్యమంత్రి ఓ జీపీఎస్ అని.. నిరంతరం అందరినీ అభివృద్ధి వెంట పరుగులు పెట్టిస్తారని అన్నారు. రాష్ట్రంలో పెట్టిన ప్రతీ ప్రాజెక్టునూ ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి చేయూత అందిస్తామని చెప్పామని... ఇప్పుడు కాగ్నిజెంట్‌కు కూడా అదే స్థాయి ప్రోత్సాహం అందిస్తామని స్పష్టం చేశారు.కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని సూచించారు. 5 లక్షల ఐటీ ఉద్యోగాలు ఈ ప్రాంతానికి వచ్చేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివృద్ధిబా టలో నడుపుతుంటే ఏపీని సీఎం చంద్రబాబు నాయుడు పురోగతి బాట పట్టిస్తున్నారని అన్నారు. వారిరువురూ 25 ఏళ్ల వయస్సున్న యువకుల్లా దేశ, రాష్ట్రాభివృద్ధికి పనిచేస్తున్నారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# అమరావతి ఏపీ అధికారిక రాజధాని కేంద్రానికి ప్రభుత్వం లేఖ



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి రాజధాని ఉండాలని అమరావతికి శంఖుస్థాపన చేసిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక అమరావతి పనుల్లో జోరు పెరిగింది. అనుమతులు నిధులు కేటాయిస్తున్నారు. ఏపీ రాజధాని నిర్మాణానికి కేంద్ర సహాయం కూడా కోరుతున్నారు. అయితే అమరావతికి ఇంకా చట్టబద్ధత రాలేదు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని అని ఏపీ పునర్వవస్థీకరణ చట్టంలో లేదు. ఈ నేపథ్యంలో అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టంలో సవరణ చేయాలని తాజాగా కేంద్రానికి ప్రభుత్వం లేఖ రాసింది. 2024 జూన్ 2 నుంచి అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఉంటుందని.. ఈ మేరకు విభజన చట్టంలోని సెక్షన్ 5(2)లో సవరణ చేయాలని కోరారు.అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అయితే ఎప్పటి నుంచి దాన్ని అమల్లోకి తెచ్చినట్లో చెప్పాలని, ఆ విషయంలో స్పష్టత ఇవ్వాలంటూ కేంద్ర హోం శాఖ ఇటీవల.. ఏపీ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పష్టత ఇస్తూ తాజాగా చీఫ్ సెక్రటరీ కేంద్రానికి లేఖ రాశారు. 2024 జూన్ 2 నుంచి అమరావతి.. ఆంధ్రప్రదేశ్ అధికారిక రాజధానిగా ఉంటున్నట్లు.. ఆ మేరకు విభజన చట్టంలోని సెక్షన్ 5(2)లో మార్పులు చేయాలని కోరారు. దీని ఆధారంగా కేంద్ర హోం శాఖ కేబినెట్ నోట్ తయారుచేసిందని తెలుస్తోంది. అనంతరం దాన్ని కేబినెట్ ముందుకు తీసుకెళ్లనున్నట్లు సమాచారం. ఈ నెల చివరి నాటికి కేంద్ర మంత్రివర్గం దీనికి ఆమోదం తెలపనున్నట్లు.. 2026 ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో పునర్విభజన బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చే అవకాశం ఉంది.మరోవైపు, 2019%-%2024 మధ్య వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లు తీసుకొచ్చింది. అయితే దీన్ని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసి.. అమరావతిని ఆంధ్రప్రదేశ్ అధికారిక, ఏకైక రాజధానిగా గుర్తించాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కాగా, అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు ఏపీ పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్ 5(2)ను సవరించాల్సి ఉండగా.. దీనికి న్యాయ శాఖ ఆమోదం లభించింది. అయితే శీతకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు ఇంతకుముందు వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఫిబ్రవరిలో ప్రవేశపెట్టను న్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏపీ పునర్విభజన చట్టం సవరణ బిల్లు కేంద్ర మంత్రివర్గ సమావే శంలో ఆమోదం పొందాలి. అనంతరం పార్లమెం టు కూడా ఆమోద ముద్ర వేస్తే.. అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అధికారికంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. కాగా, దాదాపు ఐదేళ్లుగా స్తంభించిపోయిన అమరావతి రాజధాని చట్టబద్ధత ప్రక్రియను ఓ కొలిక్కి తీసుకురావ డానికి వేగంగా అడుగులు పడుతున్నాయి.

# 60 టీటీడీ ఆలయాల్లో అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు



**తిరుమల :** టీటీడీ ఆలయాలలో భక్తులకు నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాద వితరణ చేసేందుకు ఏర్పాట్లు చేపట్టింది. అన్నప్రసాద వితరణకు ఇప్పటికే ఆలయ ఈవో పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. అన్నప్రసా దం వితరణ, తయారీకి ధార్మిక సంస్థలు, మఠాలు ముందుకు వచ్చే వారితో అవగాహన చేసేందుకు చర్యలు తీసుకుంది . మొత్తం 60 టీటీడీ ఆలయాల్లో అన్నప్రసాదం పంపిణీకి త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. తిరుమల శ్రీవారి భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలు అందించేందుకు 1985 ఏప్రిల్ 6న టీటీడీ ప్రారంభించింది. మొదట తిరుమలలో కల్యాణకట్ట ఎదురుగా గల పాత అన్నదానం కాంప్లెక్స్‌లో అన్నదానం జరుగగా 2011 నుంచి తిరుమలలో అత్యాధునిక వసతులతో నిర్మించిన మాత శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో అన్నప్రసాదం అందిస్తున్నారు. నవంబర్ 15 నాటికి రూ. 2,316 కోట్లు ఈ ట్రస్ట్ కు డిపాజిట్‌గా జమ అయ్యాయి.ప్రస్తుతం తిరుమలలోని శ్రీ మాతృశ్రీ అన్నప్రసాద వితరణ కేంద్రంతో పాటు, రాంబగీచ బస్టాండు, ఏఎంసీ, సీఆర్‌వో, పీఏసీ-1 వద్ద ఫుడ్ కౌంటర్లు, పీఏసీ 2, పీఏసీ -4, పీఏసీ 5 హాల్స్, వైకుంఠం క్యూకాంప్లెక్స్ -1, 2లోని కంపార్ట్‌మెంట్లు, నారాయణ గిరి షెడ్స్, బయటి క్యూ లైన్స్ లలో అన్నప్రసాద వితరణ జరుగుతోంది. తిరుమలలో సాధారణ రోజుల్లో 1.80 లక్షల నుంచి 1.90 లక్షల మంది, వారాంతపు రోజులలో రోజుకు 2 లక్షల నుంచి 2.10 లక్షల స్వీకరిస్తున్నారు.

# ఒకే వేదికపైకి అమిత్ షా , మోహన్ భగవత్

**న్యూ ఢిల్లీ :**కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాష్ట్రీయ స్వయం సంచాలక్ మోహన్ భగవత్ ఒకే వేదికపై కలుసుకోబోతున్నారు. శుక్రవారం(డిసెంబర్ 12) ఇద్దరు నేతలు అండమాన్ నికోబార్ దీవులను సందర్శించనున్నారు. అండమాన్‌లోని విజయపురంలో వీడీ సావర్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఇద్దరు నేతలు సావర్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 3.30 గంటలకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందరరేగా సావర్కర్ పై రూపొందించిన ఒక పాటను ఇదరు కలిసి విడుదల చేస్తారు.డిసెంబర్ 12 రాత్రి లేదా డిసెంబర్ 13 ఉదయం అమిత్ షా దీవులకు వస్తారని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, డిసెంబర్ 13 సాయంత్రం విజయపురంలోని ఐటీఎఫ్ మైదానంలో జరిగే బహిరంగ ర్యాలీలో మోహన్ భగవత్ ప్రసంగించే అవకాశం ఉంది.అమిత్ షా ం మోహన్ భగవత్ పర్యటన నేపథ్యంలో అండమాన్ నికోబార్ దీవుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సర్




సంఘ్‌చాలక్‌గా మోహన్ భగవత్ ఈ ద్వీపసమూహానికి ఇది మొదటి పర్యటన అవుతుంది. దాదాపు రెండు దశాబ్దాల క్రితం సర్కార్యవాహుడిగా భగవత్ అండమాన్ %--% నికోబార్ దీవులను సందర్శించారు. కాగా, ఇది అమిత్ షా రెండవ పర్యటన అవుతుంది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని పురస్కరించుకుని జనవరి 2023లో అమిత్ షా సందర్శించారు. నిజానికి, వీర్ సావర్కర్ ప్రసిద్ధ కవిత "సాగ్ర ప్రాణ తల్మాల" (ఓ మహాసముద్రమా, నా ఆత్మ ఆరాటపడు తోంది, నన్ను మాత ృభూమికి తీసుకెళ్లు) రచన 116వ వార్షికోత్సవాన్ని పురస్కరి ంచుకుని మహారాష్ట్ర లోని ఒక ప్రముఖ వ్యాపార బ ృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సావర్కర్ ఈ కవితను 1909లో రాశారు. బ్రిటిష్ వారు ఆయనను 1911లో పోర్ట్ బ్లెయిర్ (ప్రస్తుతం శ్రీ విజయపురం అని పిలుస్తారు)లోని సెల్యులార్ జైలులో బంధించారు.

# ఒక్క సిగరెట్ తాగితే ఏమీ అయిపోదు

**న్యూ ఢిల్లీ :**పార్లమెంట్ పరిసరాల్లో టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ సిగరెట్ తాగారని బీజేపీ ఆరోపించిన నేపథ్యంలో ఈ వార్త వైరల్‌గా మారింది. ఈ ఘటనపై సౌగతా రాయ్ స్పందించారు. ఢిల్లీలో కాలుష్యాన్ని తగ్గించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కాలుష్య సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్ చేశారు."దేశ రాజధాని ఢిల్లీలో నెలకొన్న కాలుష్య సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సభ లోపల సిగరెట్లు తాగడంపై నిషేధం ఉంది. కానీ, సభ వెలుపల బహిరంగ ప్రదేశంలో సిగరెట్లు తాగడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. బీజేపీ ప్రభుత్వ హయాంలో ఢిల్లీలో కాలుష్యం అత్యధిక స్థాయిలో ఉంది. ఇలాంటి ఆరోపణలు చేయడం మానేసి, వాయు కాలుష్యం దృష్టి



పెట్టాలి. ఒక్క సిగరెట్ తాగడం వల్ల కాలుష్యమేమీ పెరిగిపోదు" అని టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ వ్యాఖ్యానించారు.గురువారం పార్లమెంట్ వెలుపల ధూమపానం చేస్తూ కనిపించారు టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్. అప్పుడు ఆయన్ను కేంద్ర మంత్రులు గజేంద్ర షెకావత్, గిరిరాజ్ సింగ్ నిలదీశారు. ప్రజా ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ సిగరెట్ తాగడాన్ని ప్రశ్నించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ వీడియోలో సౌగతా రాయ్ తన ఎడమ చేతిలో సిగరెట్ పట్టుకుని కనిపించారు. తనను తాను సమర్థించుకుంటూ, బహిరంగ ప్రదేశంలోనే ధూమపానం చేస్తున్నానని అన్నారు. పార్లమెంట్ భవనం లోపల ధూమపానం చేయట్లేదని అన్నారు.

# ఇండిగో సంక్షోభం- నలుగురు అధికారులు సస్పెండ్

**న్యూ ఢిల్లీ :**దేశీయ విమానయాన రంగంలో తీవ్ర గందరగోళానికి కారణమైన ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే చర్యలు కూడా ప్రారంభించింది. తాజాగా నలుగురు ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేసింది.పర్యవేక్షణలో లోపాల వల్లే ఇండిగోలో సంక్షోభం తలెత్తినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. దీంతో విమానాల భద్రత, కార్యాచరణను పర్యవేక్షించే నలుగురు అధికారులను సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. సంక్షోభం తలెత్తడానికి వీరు విధుల్లో నిర్లక్ష్యం వహించడమే కారణమని, అందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.డీజీసీఏలో కీలక స్థానంలో ఉండే పని విమాన సంస్థల కార్యకలాపాలను పర్యవేక్షించడం, పైలట్ల శిక్షణ, సర్టిఫికేషన్, భద్రతా ప్రమాణాల అమలు, ఆపరేషనల్ ఆడిట్ల వంటి కీలక అంశాలను పరిశీలించడం. ఇండిగోలో కొనసాగుతున్న పెద్ద ఎత్తున రద్దుల విషయంలో వీరి పాత్రపై ప్రశ్నలు తలెత్తడంతో సస్పెండ్ తీసుకున్నట్లు ఉన్నతాధికారులు




వెల్లడించారు.ప్రయాణికుల తంటాలు!శుక్రవారం ఒక్కరోజే బెంగళూరు విమానాశ్రయం నుంచి ఇండిగో 54 విమానాలను రద్దు చేసింది. వీటిలో 31 అరైవల్స్, 23 డిపార్చర్లు ఉన్నాయి. గురువారం అయితే ఢిల్లీ, బెంగళూరు నుంచి 200కు పైగా విమానాలను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ వరుస రద్దులతో ప్రయాణికులు పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదుర్కొంటూ కౌంటర్ల వద్ద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విమానాల ఆలస్యం, చివర్లో ఆకస్మిక రద్దు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడం వల్ల వేలాది మంది గంటల తరబడి ఎయిర్‌పో ర్టుల్లోనే గడపాల్సి వస్తోంది. కుటుంబాలతో ప్రయాణిస్తున్న వారికి, విదేశీ కనెక్టింగ్ ఫ్లైట్ ఉన్నవారికి, అత్యవసర ప్రయాణాలు ప్లాన్ చేసినవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయి.డీజీసీఏ విచారణ వేగవంతంఇండి గోలోని సమస్యలపై డీజీసీఏ ఇప్పటికే ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. గురువారం ఇండిగో %జజూ% పిటర్ ఎల్బర్స్ విచారణ ప్యానెల్ ముందు హాజరయ్యా రు. అయితే వివరాలు పూర్తిగా ఇవ్వలేదన్న కారణంతో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మళ్లీ హాజరుకావాలని ఆదేశించారు. ఆయనతో పాటు ఇసిద్రే పోర్కెరాస్ కూడా విచారణకు హాజరు కానున్నారు. ఇంతవరకు పరిస్థితి ఎలా ఉందో ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం డీజీసీఏ అధికారులు ఇండిగో హెడ్‌క్వార్టర్స్‌లోనే బస చేస్తూ రికార్డులు, రోజువారీ , సిబ్బంది ప్లానింగ్, డ్యూటీ రోస్టర్లు అంశాలను పరిశీలిస్తున్నారు

# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

## - ప్రధాని, రాష్ట్రపతి సంతాపం

**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్?సభ మాజీ స్పీకర్, కేంద్ర మాజీ హోం మంత్రి శివరాజ్ పాటిల్ శుక్రవారం తెల్లవారు జామున కన్నుమూశారు. కొంతకాలంగా వయసు సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన మహారాష్ట్ర లాతూర్?లోని తన స్వగ ృహంలో తుదిశ్వాస విడిచారు. పాటిల్ మ ృతి పట్ల ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతాపం తెలిపారు. ఆయనకు కుమారుడు శైలేష్ పాటిల్, కుమార్తె ఉన్నారు. శివరాజ్ పాటిల్ కోడలు అర్చన ఇప్పుడు బీజేపీలో ఉన్నారు. శివరాజ్ పాటిల్ పంచమశాలి లింగాయత్ వర్గానికి చెందినవారు. 1963లో విజయ పాటిల్‌తో ఆయన వివాహం జరిగింది.శివరాజ్ పాటిల్ 1935 అక్టోబర్ 12న అప్పటి హైదరాబాద్ రాష్ట్రం ( ప్రస్తుత మహారాష్ట్ర, మరాఠ్వాడా ప్రాంతం) లాతూర్ జిల్లాలోని చకూర్ గ్రామంలో జన్మించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో సైన్స్ గ్రాడ్యుయే షన్ పూర్తి చేశారు. ఆ తర్వాత ముంబై వెళ్లి, బాంబే యూనివర్సి టీలో న్యాయశాస్త్రం చదివారు.1967లో రాజకీయాల్లో కి1967లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఆయన అడుగుపెట్టారు. 1972 నుంచి 1980 వరకు రెండు పర్యాయాలు లాతూర్ ఎమ్మెల్యేగా పనిచేశారు. సహాయమంత్రి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, స్పీకర్ వంటి అనేక పదవులను



నిర్వహించారు. 1980లో లాతూర్ నియోజకవర్గం నుంచి తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 వరకు ఏకధాటిగా ఏడు లోక్‌సభ ఎన్నికల్లో (1980, 1984, 1989, 1991, 1996, 1998, 1999) విజయం సాధించారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం బీజేపీ అభ్యర్థి రూపతాయ్ పాటిల్ నిలంగేకర్ చేతిలో ఓటమి పాలయ్యారు.ప్రధాని రేసులోవాస్త వానికి 2004 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఆయనకు కేంద్ర మంత్రివర్గంలో అత్యంత కీలకమైన హోం మంత్రి పదవి దక్కింది. జూలై 2004లో ఆయన రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోకుండా ఉంటే ప్రధాన మంత్రి అయ్యే వారని అప్పట్లో చర్చ జరిగింది.ఇందిరా గాంధీ ప్రభుత్వంలో రక్షణ శాఖ సహాయ మంత్రిగా, వాణిజ్య శాఖ స్వతంత్ర బాధ్యతలను నిర్వహించారు. ఆ తర్వాత సైన్స్ అండ్ టెక్నాలజీ, అణు శక్తి, ఎలక్ట్రానిక్స్, అంతరిక్షం, మహాసముద్రాల అభివ ృద్ధి వంటి శాఖల్లో కూడా పనిచేశారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వంలో పర్సనల్, రక్షణ ఉత్పత్తుల మంత్రిగా, తరువాత పౌర విమానయానం, పర్యాటక శాఖల స్వతంత్ర బాధ్యతలు కూడా నిర్వహించారు.పాటిల్ హయాంలోనే ముంబై దాడులు- అందుకే రాజీనామా2008లో ముంబై ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు పాటిల్ హోంమంత్రిగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయనపై తీవ్రమైన ఒత్తిడి రావడంతో పదవికి రాజీనామా చేశారు. అలాగే, పశ్చిమ బెంగాల్ నందిగ్రామ్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరిం చడానికి కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌ను పంపడంలో ఆయన విఫలమయ్యారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఆ సమయ ంలో నందిగ్రామ్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో అనేకమంది మరణించారు. 2022లో ఒక కార్యక్రమంలో ఆయన భగవద్గీతను జిహాద్‌తో పోల్చడం ద్వారా తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఆయన దానిపై వివరణ కూడా ఇచ్చారు.

# రాహుల్ సమావేశానికి శశిథరూర్ గైర్హాజరు

**న్యూ ఢిల్లీ :**కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ వ్యవహారం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూనే.. ప్రధాని మోదీ, ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో సొంత పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తూ, పార్టీ సమావేశాలకు దూరంగా ఉంటూ నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తున్నారు. తాజాగా థరూర్ మరోసారి వార్తల్లో నిలిచారు.ఇవాళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన పార్టీ సమావేశానికి థరూర్ డుమ్మా కొట్టారు. లోక్‌సభ శీతాకాల సమావేశాలు వచ్చే వారం ముగియనున్న నేపథ్యంలో పార్టీ పనితీరును సమీక్షించేందుకు, సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు నేడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఎంపీలతో సమావేశం నిర్వహించారు.



ఢిల్లీ, ముంబయి, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కాలుష్యం నిరంతరం పెరుగుతున్నందున, ఒక్కో నగరానికి విడి ప్రణాళిక అవసరమని చెప్పారు. ఊపిరితిత్తుల సమస్యలు, క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోందని, ఇది జాతీయ ఆరోగ్య సంక్షోభమని రాహుల్ హెచ్చరించారు. ప్రభుత్వం%-%ప్రతిపక్షం కలిసి ఒకే వేదికపై చర్చించి, ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ముఖ్యమైన భేటీకి థరూర్ హాజరు కాలేదు. ప్రస్తుతం తాను కోల్‌కతాలో ఉన్నట్లు థరూర్ ఎక్స్ వేదికగా తెలిపారు. ఇలా పార్టీ కీలక భేటీలకు థరూర్ హాజరు కాకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. నవంబర్ 30న సోనియా గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి, నవంబర్ 18న ఖర్గే, రాహుల్ నేతృత్వంలో జరిగిన భేటీకి కూడా ఆయన హాజరు కాలేదు.

# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు

## జనగణనకు నిధుల కేటాయింపు



**న్యూ ఢిల్లీ :** ప్రధాన నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ (శుక్రవారం) కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో ముఖ్యమైనది జనగణన కోసం నిధులు కేటాయించడం. ఈ సారి జనగణన కోసం కేటాయించిన రూ.11,718 కోట్ల బడ్జెట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2027లో రెండు విడతల్లో జనగణన జరగనుంది. అయితే ఈసారి డిజిటల్ టెక్నాలజీ ని ఉపయోగించి జనగణన చేపట్టనున్నారు. కాగా ఇలా డిజిటల్ టెక్నాలజీతో జనగణన చేపట్టడం ఇదే తొలిసారి.బొగ్గు గనుల్లో సంస్కరణలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఆ పథకం పేరును మార్చింది. అదేవిధంగా ఈ పథకం కింద పని దినాలను 100 నుంచి 120కి పెంచింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

# సీఎం మార్పు ఊహాగానాల వేళ విందు రాజకీయాలు



**కర్ణాటక:** రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. గత కొన్ని రోజులుగా కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు ఊపందుకున్న విషయం తెలిసిందే. ఈ ఊహాగానాల వేళ విందు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఇటీవలే సీఎం, డిప్యూటీ సీఎం ఇద్దరూ ఒకరింటికి ఒకరు వెళ్లి బ్రేక్‌ఫాస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులకు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ () డిన్నర్ పార్టీ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.బేలాలో పార్టీ నేత ప్రవీణ్‌కు చెందిన ఫామ్ హౌస్‌లో గురువారం రాత్రి జరిగిన ఈ విందు భేటీలో దాదాపు 30 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ), పలువురు మంత్రులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా పాల్గొన్నట్లు సమాచారం. అంతకుముందు సీఎం సిద్ధరామయ్య కూడా పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతో డిన్నర్ చేయడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాల వేళ సీఎం, డిప్యూటీ సీఎం ఇలా వేర్వేరు డిన్నర్ మీట్‌లు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి.

# గోవా నైట్‌క్లబ్ విషాదం మరవకముందే ఒడిశా బార్‌లో భారీ అగ్నిప్రమాదం

**గోవా :**నైట్‌క్లబ్ విషాదం మరవకముందే ఒడిశా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజధాని భువనేశ్వర్)లోని ఓ బార్‌లో శుక్రవారం ఉదయం మంటలు చెలరేగాయి. కాసేపటికే మంటల తీవ్రత పెరిగి.. ఆ ప్రాంతాన్ని దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.నగరంలో జనసాంద్రత ఎక్కువగా ఉన్న సత్యవిహార్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. మం టలు పెద్ద ఎత్తున ఎగసిప డుతుండటంతో అప్రమత్తమైన స్థానికులు అధికారులకు సమాచారం అంది ంచారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు సమీప భవనాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. తీవ్రంగా శ్రమించి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా వెల్లడికాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఆదివారం తెల్లవారుజామున గోవాలోని అర్పోరా నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనలో 25 మంది మరణించారు. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటన మరకవముందే ఇప్పుడు ఒడిశా బార్‌లో ప్రమాదం ఆందోళన కలిగిస్తోంది.




# జనజీవన స్రవంతిలోకి మరో 10 మంది నక్సలైట్‌లు

ఆపరేషన్ ఖగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నక్సలిజం నిర్మూలనకు పూనుకున్నప్పటి నుంచి ఎంతో మంది నక్సలైట్‌లు ఎన్‌కౌంటర్లలో మరణించారు. అదేవిధంగా భారీ సంఖ్యలో నక్సల్స్ విడతల వారీగా లొంగిపోతున్నారు. తాజాగా ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో మరో 10 మంది నక్సైట్‌లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు.ఈ విషయాన్ని బస్తర్ ఐజీ పీ సుందర్‌రాజ్ మీడియాకు వెల్లడించారు. బస్తర్ రీజియన్‌లో నక్సలిజాన్ని రూపుమాపి, అభివృద్ధికి బాటలు వేయడం కోసం తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇందుకోసం భద్రతా బలగాలు పలు ఆపరేషన్‌లు చేపడుతున్నాయని అన్నారు. ఫలితంగా పెద్ద సంఖ్యలో నక్సలైట్‌లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని చెప్పారు.ఇవాళ కూడా 10 మంది నక్సలైట్‌లు ఆయుధాలతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారని తెలిపారు. శుక్రవారం లొంగిపోయిన 10 మంది నక్సలైట్‌లపై రూ.33 లక్షల రివార్డులు ఉన్నాయని చెప్పారు.

# భారత్ దారుణ ఓటమికి అనేక కారణాలు




తొలి టీ20లో దక్షిణాఫ్రికా జట్టుపై వంద పరుగులకు పైగా తేడాతో నెగ్గిన భారత్ రెండవ T20 మ్యాచ్‌లో 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. తెలుగు తేజం తిలక్ వర్మ (62) హాఫ్ సెంచరీ చేసినప్పటికీ, ఇతరుల నుంచి సహకారం లేకపోవడంతో ఇండియాకు ఓటమి తప్పలేదు. దక్షిణాఫ్రికా మొదట బ్యాటింగ్ చేసి 213 పరుగులు చేసింది. అయితే ఛేజింగ్‌కు బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. గాయం నుంచి కోలుకున్న శుభ్‌మన్ గిల్ డకౌట్ అయ్యాడు. టాస్ గెలిచిన తర్వాత కూడా ఇండియా తప్పుడు నిర్ణయాల కారణంగా ఘోరంగా ఓడిపోయింది.భారత్ మొదటి 2 ఓవర్లలోనే స్టార్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ వికెట్లు కోల్పోయింది. మూడో స్థానంలో అక్షర్ పటేల్‌ను పంపించారు, అతను పవర్‌ప్లేలో అంచనాలను అందుకోలేకపోయాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రెగ్యూలర్‌గా వచ్చినట్లు మూడో స్థానంలో బ్యాటింగుకు వచ్చి ఉంటే, అతని 30- 40 పరుగుల వేగవంతమైన ఇన్నింగ్స్ మ్యాచ్‌కు ప్లస్ అయ్యేది. అక్షర్ నంబర్ 3కి రావడంతో తిలక్ వర్మతో సహా అందరు బ్యాట్స్‌మెన్‌ల స్థానాలు కిందకు జరిగాయి. ఫినిషర్ పాత్ర పోషించే శివమ్ దూబె ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఎవరైతే పవర్ హిట్టర్, స్టార్ బ్యాటర్ కాదో అతడ్ని కీలక స్థానంలో బ్యాటింగ్ కు దింపడంతో మిగతా బ్యాటర్ల స్థానాలు మారాయి. భారత టీ20జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేలవమైన ఫామ్ కంటిన్యూ చేస్తున్నారు. గిల్ ఖాతా తెరవకుండానే డకౌట్ కాగా, సూర్యకుమార్ యాదవ్ కేవలం 5 పరుగులు చేశాడు. ఈ ఏడాది గిల్ ఒక్క టీ20అర్ధ సెంచరీ కూడా చేయలేదు. కెప్టెన్ సూర్య టీ20 సగటు ఈ సంవత్సరం కేవలం 14.4గా ఉంది. గిల్, సూర్యకుమార్ బాధ్యతగా ఆడకపోవడం ఇండియా ఓటమికి ఒక ప్రధాన కారణం.హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, 7.3 ఓవర్లలో భారత్ స్కోరు 67/4. ఆ సమయానికి భారత జట్టు 12.3 ఓవర్లలో 147 పరుగులు చేయాల్సి ఉంది. అలాంటి సమయంలో ఏ బ్యాటర్ వచ్చినా జట్టు వేగంగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు సాధిస్తాడని ఆశిస్తుంది. కానీ హార్దిక్ ఆ సమయంలో చాలా నెమ్మదిగా ఆడాడు. 23 బంతుల్లో హార్దిక్ పాండ్యా 20 పరుగులు చేశాడు. ఇది భారత జట్టుకు మరింత భారంగా మారింది.భారత జట్టు ఓటమికి పునాది మొదటి ఇన్నింగ్స్‌లోనే పడింది. టీ20 జట్టులోని ఇద్దరు భారత ఫాస్ట్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఘోరంగా విఫలమయ్యారు. వీరిద్దరూ కలిసి ప్రత్యర్థి జట్టుకు 99 పరుగులు సమర్పించుకున్నారు. బుమ్రా 4 ఓవర్లలో 45 పరుగులు ఇవ్వగా, అర్ష్‌దీప్ తన ఓవర్లలో ఏకంగా 54 పరుగులు ఇచ్చాడు. ఓ ఓవర్ లో అయితే అర్షదీప్ ఏకంగా 7 వైడ్ బాల్స్ వేశాడు.అక్షర్ పటేల్ మూడో ఓవర్లోనే, అది కూడా కీలకమైన 3వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. పవర్‌ప్లేలో వచ్చి వేగంగా బ్యాటింగ్ చేయాల్సి ఉండగా, ఇన్నింగ్స్‌లో ఆరో ఓవర్ వరకు 17 బంతులు ఆడిన అక్షర్ పటేల్ కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. అక్షర్ పటేల్ ఇన్నింగ్స్ వేగాన్ని పెంచలేక పోయాడు. 21 బంతుల్లో 21 పరుగులు మాత్రమే చేయడంతో తరువాత బ్యాటర్లపై ఒత్తిడి పెరిగింది. దాంతో మిగతా బ్యాటర్లు కీలక సమయంలో పరుగులు రాబట్టలేకపోయారు.

# 171 పరుగులతో వైభవ్ సూర్యవంశీ ఊచకోత




దుబాయ్ వేదికగా అండర్- 19 ఆసియా కప్ 2025 ప్రారంభమైంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో భారత్- యూఏఈ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. టీమ్ఇండియా చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 95 బంతుల్లోనే 171 పరుగులు నమోదు చేశాడు. దీంతో భారత్ అరుదైన రికార్డ్ సృష్టించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ, భారత్‌ను మొదట బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. సూర్యవంశీతోపాటు అరోన్ జార్జ (69 పరుగులు), వివాన్ మల్హోత్ర (69 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 భారీ స్కోర్ సాధించింది. అండర్ 19 విభాగంలో టీమ్ఇండియాకు ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఈ క్రమంలో యువ భారత్ 21ఏళ్ల రికార్డ్‌ను బద్దలుకొట్టింది. ఈ మ్యాచ్‌కు ముందు 2004లో టీమ్ఇండియా చేసిన 425 పరుగులు టాప్‌లో ఉండేది. ఈ ఏడాది వైభవ్ సూర్యవంశీ అత్యుత్తమ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు. మ్యాచ్ ఏదైనా, ఫార్మాట్ ఏదైనా, ప్రత్యర్థి ఎవరైనా వైభవ్ మాత్రం అస్సలు తగ్గేదేలే అన్నట్లు ఆడుతున్నాడు. సెంచరీ బాదడమే తన పని అన్నట్లు బంతిని కసితీరా బాదేస్తున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంతరీతో సత్తాచాటిన అతడు, తాజా మ్యాచ్‌లోనూ శతకంతో మెరిశాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు బాదడం విశేషం. రెండో వికెట్‌కు అరోన్ జార్జితో కలిసి వైభవ్ 146 బంతుల్లో 212 పరుగులు జోడించాడు.టీమ్ఇండియా ఇన్నింగ్స్‌లో చివర్లో వేదాంత్ త్రివేది (38 పరుగులుబీ 34 బంతుల్లో, 3%ఇ%4) ఆకట్టుకున్నాడు. అభిజ్ఞాన్ కుందు (32 పరుగులుబీ 17 బంతుల్లో, 3%ఇ4, 1ఇ% 6), కాన్సిక్ చౌహాన్ (28 పరుగులుబీ 12 బంతుల్లో, 1%ఇ4, 3ఇ%6) మెరుపులు మెరిపించారు. యూఏఈ జట్టు బౌలర్లలో ఉద్దిశ్ సురి, యుగ్ శర్మ చెరో 2, షలోమ్ డిసౌజ, యాయిన్ రాయ్ తలో 1 వికెట్ తీసుకున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో భారత్ 234 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. ఛేదనలో యూఏఈ ఓవర్లన్నీ ఆడి 7 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. చివర్లో ఉద్దిశ్ సూరి (78లి) రాణించాడు. పృథ్వీ మధు (50) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు.

# ధోని అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు




ఇండియన్ ప్రీమియర్ లీగ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా వేలం పాటలకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ అన్నీ ఫ్రాంచైజీలు అత్యుత్తమ ప్రతిభ కలిగినవారిని పొందడానికి గట్టిగా పోటీపడతాయి. ఎన్నో సంవత్సరాలుగా మంచి ప్రతిభను కనబరుస్తారనే ఆటగాళ్లను.. భారీ వేలం వేసి సొంతం చేసుకుంటున్నారు. టైట్ మ్యాచ్‌లలో తేడాను చూపించగల గేమ్-ఛేంజర్‌లపై జట్లు అపారమైన విలువను ప్రతిబింబిస్తాయి. 2008లో జరిగిన మొదటి ఐపీఎల్ వేలంలో ఎంఎస్ ధోని అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ 9.5 కోట్లకు ధోనిని కొనగోలు చేసింది. ఈ లీగ్‌లో పెద్ద మొత్తంలో వేలం వేయడానికి నాంది పలికింది. తరువాతి సంవత్సరం.. కెవిన్ పీటర్సన్, ఆండ్రూ ఫ్లింటాఫ్ వంటి ఆటగాళ్లు 9.8 కోట్లు సాధించారు. ఇది అంతర్జాతీయ తారలకు ఉన్న డిమాండ్‌ను హైలైట్ చేశాయి. తదుపరి దశాబ్దంలో పెరుగుతున్న ధరల ధోరణి కొనసాగింది. గౌతమ్ గంభీర్ 2011లో 14.9 కోట్లతో అత్యధిక ధర కలిగిన ఆటగాడిగా నిలిచాడు. ఆ తర్వాత 2012లో రవీంద్ర జడేజా 12.8 కోట్లు పలికాడు. అనుభవజ్ఞులైన, మ్యాచ్-విన్నింగ్ ఆటగాళ్ల విలువను చూపిస్తూ.. %=జదీ%, తరువాత ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా 14 కోట్లు, 16 కోట్లకు యువరాజ్ సింగ్ కోసం పెద్ద మొత్తంలో సంతకాలు చేశారు. అదేవిధంగా షేన్ వాట్సన్, బెన్ స్టోక్స్, పాట్ కమ్మిన్స్ తరువాతి వేలాలలో 9.5 కోట్ల నుంచి 15.5 కోట్ల వరకు అధిక ఫీజులను పొందారు. ఇది వారి ఆల్-రౌండ్ సామర్థ్యాలను ప్రతిబింబిస్తుంది. ఇటీవలి కాలంలో ఈ వేలం కొత్త శిఖరాలకు చేరుకుంది.

# మళ్లీ ఒలింపిక్స్ బరిలోకి రెజ్లర్ వినేశ్ ఫొగాట్




ప్రముఖ ఇండియన్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ శుక్రవారం కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. తన రిటైర్‌మెంట్‌ను వెనక్కు తీసుకుంటున్నానని, 2028 ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతానని ప్రకటించారు. పారిస్ ఒలింపిక్స్‌లో నిర్దేశిత వెయిట్ కంటే 100 గ్రాములు ఎక్కువ ఉండడంతో వినేశ్ ఫొగాట్ (31 ఏళ్లు)ను అనర్హులిగా ప్రకటించి, ఫైనల్‌లో ఆడనివ్వలేదు. రన్నరప్ పతకం కూడా ఇవ్వలేదు. దీనితో ఆమె బరువైన హృదయంతో రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. వాస్తవానికి ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన తొలి భారతీయ మహిళగా వినేశ్ ఘనత సాధించారు. కానీ ఆమె ఒలింపిక్స్ మెడల్ కల పారిస్ ఒలింపిక్స్‌లో చెదిరిపోయాయి. ఈ నేపథ్యంలో దాదాపు 18 నెలల తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఎమోషనల్ పోస్టు పెట్టారు. తన రెజ్లింగ్ కెరీర్‌ను తిరిగి ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పారిస్ ఒలింపిక్స్‌తో మీ కెరీర్ ముగిసిందా అని చాలా మంది అడుగుతూనే ఉంటారు. చాలా కాలంగా ఈ ప్రశ్నకు నా దగ్గర సమాధానం లేకుండా పోయింది. నేను నా రెజ్లింగ్ మ్యాట్ నుంచి, ఒత్తిడి నుంచి, అంచనాల నుంచి, చివరికి నా సొంత ఆశయాల నుంచి కూడా దూరంగా ఉండాల్సి వచ్చింది. కానీ ఇన్నేళ్లలో మొదటిసారిగా నేను కాస్త ఊపిరిపీల్చు కోగలిగాను.నా సుదీర్ఘ ప్రయాణంలోని ఎత్తుపల్లాలను అర్థం చేసుకోవడానికి నేను కొంత సమయం తీసుకున్నాను. నేను కెరీర్‌లో ఎన్నో ఎత్తులు చూశాను. అందులో ఈ ప్రపంచం ఎన్నడూ చూడని హృదయ విదారకర ఘటనలు, త్యాగాలు ఎన్నో ఉన్నాయి. ఇదంతా చూసిన తర్వాత నేను ఓ సత్యాన్ని తెలుసుకున్నాను. నేను ఇప్పటికీ ఈ రెజ్లింగ్ క్రీడను ప్రేమిస్తున్నాను. నేను ఇప్పటికీ పోటీ చేయాలని అనుకుంటున్నాను. ఇన్నేళ్ల నిశ్శబ్దంలో నేను మరిచిపోయిన ఓ విషయాన్ని మళ్లీ కనుగొన్నాను. అదేమిటంటే 'నాలో ఆ ఫైర్ ఇప్పటికీ ఉంది'. క్రమశిక్షణ, దినచర్య, పోరాటం- అది నా స్వభావంలోనే ఉంది. నేను ఎంత దూరం పయనించినా, అందులో ఒక భాగం రెజ్లింగ్ మ్యాట్‌పైనే ఉండిపోతుంది. అందుకే నేను ఎలాంటి భయాలు లేకుండా, పరిస్థితులకు లొంగిపోకుండా 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతున్నానని తెలిపారు. వినేశ్ ఫొగాట్ గతేడాది హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా నియోజక వర్గం నుంచి పోటీ చేసి 6,000 ఓట్ల తేడాతో గెలిచారు. దీనితో ఆమె ఓ వైపు రాజకీయ జీవితం గడుపుతూనే, మరోవైపు రెజ్లింగ్‌పై దృష్టి సారించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒలింపియన్ వినేశ్ ఫొగాట్, రెజ్లర్ సోమ్‌వీర్ రథీని వివాహం చేసుకున్నారు. వారికి 2025 జులైలో ఒక మగ బిడ్డ జన్మించాడు. ఈ విధంగా చూస్తే, తల్లి అయిన తరువా త తిరిగి బరిలోకి దిగుతున్న ఎలైట్ భారతీయ అథ్లెట్ల జాబితాలో వినేశ్ చేరనున్నారు. వినేశ్ తన తాజా ఇన్‌స్టా పోస్టులో తన చిన్నారి బాబు గురించి కూడా ఓ విషయం చెప్పారు. "ఈసారి నేను ఒంటరిగా నడవడం లేదు. నా కొడుకు కూడా నా జట్టులో చేరుతున్నాడు. అతనే నాకు అతిపెద్ద ప్రేరణ.

# స్కాట్ ఎడ్వర్డ్స్ డబుల్ సెంచరీ

భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7, 2026 నుంచి ఐసీసీ మెన్స్ టీ 20 వరల్డ్ కప్ 2026 ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటుండగా, అభిమానులు భారీ స్కోర్లు, మెరుపు బ్యాటింగ్‌ను ఆశిస్తున్నారు. భారత్, ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్లపై దృష్టి ఉన్నప్పటికీ, చిన్న జట్లు కూడా తమ సత్తా చాటాలని చూస్తున్నాయి. అటువంటి జట్లలో ఒకటి నెదర్లాండ్స్, ఇది ప్రపంచ కప్‌లో భారత్ గ్రూప్‌లో ఉంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందే నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ఒక టీ20 మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసి తన సత్తా చాటాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న ఒక స్థానిక టీ20 టోర్నమెంట్, క్లెంజో గ్రూప్ షీల్డ్ టోర్నమెంట్‌లో స్కాట్ ఎడ్వర్డ్స్ బౌండరీలు, సిక్సర్లతో బౌలర్ల మీద విరుచుకుపడ్డాడు. ఆల్టోనా స్పోర్ట్స్ టీ20 ఫస్ట్ 11 తరఫున ఆడిన ఎడ్వర్డ్స్, నాలుగో రౌండ్‌లో విలియమ్స్ ల్యాండింగ్ ఎస్సీ టీ20 జట్టుపై మెరుపు డబుల్ సెంచరీ సాధించాడు. నెదర్లాండ్స్ తరఫున 82 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఎడ్వర్డ్స్, లోకల్ బౌలర్లపై అత్యంత దూకుడుగా దాడి చేశాడు. విలియమ్స్ ల్యాండింగ్ ఎస్సీ టీ20 జట్టుతో జరిగిన ఈ మ్యాచ్‌లో ఎడ్వర్డ్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. ఎడ్వర్డ్స్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. ఈ రైట్ హ్యాండ్ బ్యాట్స్‌మన్ విలియమ్స్ బౌలర్లపై విరుచుకుపడి, కేవలం 81 బంతుల్లో 229 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతను మొదటి బంతి నుంచి చివరి బంతి వరకు క్రీజులో ఉండి, అజేయంగా నిలిచాడు. తన ఇన్నింగ్స్‌లో ఫోర్ల కంటే సిక్సర్లు ఎక్కువ కొట్టడం విశేషం. ఈ మ్యాచులో అతడి స్ట్రైక్ రేట్ 282 కాగా, 23 సిక్సులు, 14 ఫోర్లు బాదాడు. ఇది ఒక స్థానిక టీ20 టోర్నమెంట్‌లో సాధించిన డబుల్ సెంచరీ కాబట్టి, ఈ స్కోరు అధికారిక రికార్డుల్లో లెక్కించబడదు. ఈ డబుల్ సెంచరీ వల్ల టీ20 ప్రపంచ కప్‌లో అతని లేదా అతని జట్టు ప్రదర్శనపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. అయినప్పటికీ 20 ఓవర్ల మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేయడం ద్వారా అతను ఖచ్చితంగా ప్రశంసలు అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ఎడ్వర్డ్స్ జట్టు ఆల్టోనా మొత్తం 304 పరుగులు చేసింది.




# ముస్తాక్ అలీ ట్రోఫీలో అదరగొట్టిన నితీష్ కుమార్ రెడ్డి





నితీష్ కుమార్ రెడ్డి సంచలనం సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సూపర్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి దుమ్మురేపాడు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్సెస్ మధ్యప్రదేశ్ మధ్య జరిగిన పోరులో కీలకమైన హ్యాట్రిక్ సాధించి ఆంధ్ర జట్టును గెలుపు దిశగా నడిపించాడు. ఆంధ్ర జట్టు కేవలం 112 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించినప్పటికీ.. నితీశ్ కుమార్ రెడ్డి హ్యాట్రిక్ ప్రదర్శనతో మధ్యప్రదేశ్‌ను ఛేజింగ్‌లో ఆదిలోనే దెబ్బతీశాడు.ఆంధ్ర తరఫున ఆడుతున్న నితీశ్ కుమార్ రెడ్డి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు పడగొట్టి తన తొలి టీ20 హ్యాట్రిక్‌ను నమోదు చేసుకున్నాడు. నితీశ్ కుమార్ రెడ్డి ఈ మ్యాచ్‌లో బౌలింగ్‌కు వచ్చి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో చివరి మూడు బంతులకు వరుసగా వికెట్లు తీసి ఈ ఘనత సాధించాడు. హర్ష్ గావ్లీని ఔవుట్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. తరువాత బంతికి హర్‌ప్రీత్ సింగ్ భాటియాను కీపర్ క్యాచ్ ద్వారా వెనక్కి పంపాడు. చివరి బంతికి, ఐపీఎల్‌లో ఆర్సీబీ కెప్టెన్‌గా ఉన్న రజత్ పాటిదార్‌ను క్లీన్ బౌల్డ్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. నితీశ్ రెడ్డి ఈ ట్రిపుల్ స్ట్రైక్‌తో మధ్యప్రదేశ్ స్కోరు 14/3గా మారింది.నితీశ్ కుమార్ రెడ్డి బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో కూడా రాణించాడు. 112 పరుగుల స్వల్ప స్కోరు వద్ద ఆంధ్ర జట్టు ఆలౌట్ అయినప్పటికీ, నితీశ్ ఆ జట్టులో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు.

# మళ్ళీ అదే మిస్టేక్ చేస్తోన్న కాజల్..

హీరోలతో పోల్చుకుంటే హీరోయిన్స్ కి సినీ ఇండస్ట్రీలో లైఫ్ టైం చాలా తక్కువ అనే చెప్పాలి. ముఖ్యంగా హీరోల వయసు 6 పదులు.. కాదు కాదు ఏడు పదుల వయసు దాటినా ఇంకా హీరోలుగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ ఉంటారు. అయితే హీరోయిన్స్ మాత్రం పెళ్లయిన లేదా వారి సినిమాలు వరుసగా ఫ్లాప్ లైనా సరే ఇక మళ్ళీ వారికి అవకాశాలు రావు అనడంలో సందేహం లేదు. ఇప్పుడు అలాంటి జాబితాలోకి కాజల్ అగర్వాల్ కూడా చేరిపోయింది. ఒకప్పుడు చందమామ, లక్ష్మీ కళ్యాణం, మగధీర వంటి చిత్రాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈ ముద్దుగుమ్మ ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించి మరింత ఇమేజ్ దక్కించుకుంది. సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా చలామణి అయిన కాజల్ అగర్వాల్ సినిమా అవకాశాలు కాస్త తగ్గడంతో తన చిన్ననాటి స్నేహితుడిని ప్రేమించి మరీ పెళ్లి చేసుకుంది. పెళ్లయిన కొంతకాలానికే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఇక వివాహం అనంతరం మళ్లీ కంబ్యాక్ ఇచ్చింది కానీ అనుకున్నంత స్థాయిలో అవకాశాలు రాలేదు. ముఖ్యంగా తెలుగులో అయితే ఈమెను పలకరించే వారే లేరు అనే కామెంట్లు కూడా వ్యక్తమవుతున్నాయి. అలాంటి ఈమెకు ఇప్పుడు తెలుగులో వెబ్ సిరీస్ చేసే అవకాశం వచ్చింది.



# సరిహద్దుల్లో సర్జికల్ స్ట్రైయిక్స్




## అఖండ-2లో బాలయ్య శివతాండవం

బాలకృష్ణకథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. అఘోరగా బాలకృష్ణ నటన, తమన్ సంగీతం, బోయపాటి టేకింగ్ సినిమాను విజయ పథంలో నడిపాయి. ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'అఖండ2: తాండవం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని
ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ఈసారి కథని సరిహద్దులు దాటించారు దర్శకుడు బోయపాటి శ్రీను. అఘోరా పాత్రకు మరింత డోస్ పెంచి బాలకృష్ణతో సర్జికల్ స్ట్రైక్ చేయించారు. సనాతన ధర్మం, భారతీయుల నమ్మకాలు, వేదజ్ఞానాల గొప్పతనాన్ని అఘోరా పాత్రలోని బాలకృష్ణతో చెప్పిస్తూ సినిమాని నడిపించారు. మాస్ హీరోల్ని చూపించడంలో బోయపాటి శైలే వేరు. ఆయనకు బాలకృష్ణ తోడయ్యారంటే ఇక వెనక్కి తిరిగి చూసుకోరు. శివుడు పూనిన అఖండ పాత్ర కావడంతో బోయపాటి శ్రీను తనలోని మాస్ ఎలివేషన్లు మరింత పదునెక్కాయి. అయినా అక్కడ అఖండ పాత్ర కావడంతో నమ్మాల్సిందే అన్నట్టుగా ఉంటాయి ఆ సన్నివేశాలు. ఒకపక్క యాక్షన్... మరోవైపు పదునైన సంభాషణలతో సినిమాని నడిపించిన తీరు మెప్పిస్తుంది. అభిమానులకైతే థియేటర్లలో పూనకాలే. అంచనాలకి ఏమాత్రం తీసిపోకుండా సాగే సినిమా ఇది. అఖండ రీక్యాప్‌తో ఈ సినిమా మొదలవుతుంది. అక్కడి నుంచి టిబెట్ సరిహద్దుల దగ్గర సంఘర్షణ.. దేవుడిపై భారతీయులకు ఉండే నమ్మకంపైన దెబ్బ కొట్టాలని శత్రుదేశమైన చైనా పన్నాగం పన్నడం కోసం ఎలాంటి వ్యూహాల్ని రచించారు అన్నది సినిమాలో కీలకం. దీంతో ఎక్కువశాతం 'అఖండ' టెంప్లేట్‌లోనే సాగుతుంది. తొలి భాగంలో ఫ్యాక్షనిస్టులపై యుద్ధం చేస్తాడు మరో బాలకృష్ణ. ఇందులోనేమో మత్తు మందుల్ని సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాపై సమర శంఖం పూరిస్తాడు. బాలమురళీకృష్ణ పరిచయ సన్నివేశాలు, ఎలివేషన్లు మాస్ ప్రేక్షకులకు పండగే. ఆ తర్వాత సన్నివేశాలే కాస్త సాగదీతగా అనిపిస్తాయి. విరామానికి ముందు ఎపిసోడ్‌తో సినిమా మళ్లీ గాడిలో పడుతుంది. అఘోరా ప్రవేశంతో థియేటర్ దద్దరిల్లిపోతుంది. ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్ధం మరింత హైలైట్. బాలయ్య అసలు సిసలు తాండవం విరామం తర్వాతే మొదలు పెడతాడు. అఘోరా పాత్రలోని రెండు కోణాలూ తెరపై కనిపించి ప్రేక్షకుల్ని అలరిస్తాయి. తాంత్రికుడైన నేత్ర ఎపిసోడ్ మొదలుకొని హనుమాన్, శివుడు ఎపిసోడ్స్ సహా తల్లి సెంటిమెంట్, దేశభక్తి, హైందవధర్మం నేపథ్యం వరకూ దాదాపుగా ప్రతీ సన్నివేశం రోమాంచితమే. ముఖ్యంగా తల్లి దగ్గర సన్నివేశాల్లో మలుపు భక్తిని, భావోద్వేగాల్ని పంచుతుంది. సర్జికల్ స్ట్రైక్ అంటూ సరిహద్దుల్లో శత్రుసైన్యంతో తలపడే సన్నివేశాలు, వేదభూమి అయిన భారతదేశం గొప్పతనం గురించి చెప్పే సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం.

# 3 రోజెస్..వెబ్ సీరిస్ రెండో సీజన్ రెడీ

తెలుగు ఓటీటీ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.




# వ్యక్తిగత హక్కుల కోసం ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్ పిటిషన్

ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. సోషల్ మీడియాలో, ఈ-కామర్స్ వేదికలలో తన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించే పోస్టులు వైరల్ అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆయా పోస్టులను వెంటనే తొలగించేలా ఆదేశించాలని, వాటిని ప్రచారంలో పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ తరపున ఆయన న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. అభ్యంతరకర లింక్ లను కోర్టుకు సమర్పించాలని పవన్ కల్యాణ్ న్యాయవాదిని ఆదేశించింది. ఇందుకోసం రెండు రోజులు గడువు ఇచ్చింది. పిటిషనర్ కు అభ్యంతరకరమైన లింక్ లను ఏడు రోజుల్లోగా తొలగించాలని సోషల్ మీడియా వేదికలకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబరు 22కు వాయిదా వేసింది.గతంలో ఈ అంశంపైనే పలువురు సినీ ప్రముఖులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఇందులో జూనియర్ ఎన్టీఆర్, నాగార్జున, మోహన్ బాబు, మంచు విష్ణు, ఐశ్వర్యారాయ్, అభిషేక్ బచ్చన్, అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, శిల్పాశెట్టి, కరణ్ జోహార్, అనిల్ కపూర్ లతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్, క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తదితరులు ఉన్నారు.



# స్టైల్ కా బాప్: అట్లీ+ బన్నీ = అంతకుమించి!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్టైలింగ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిస్ స్టార్ అనే ఇమేజ్ నుంచి ఐకాన్ స్టార్ గా ఎదిగాడు. కానీ బన్నీ స్టైలింగ్ లో మాత్రం ఎలాంటి మార్పులు రాలేదు. స్టైలింగ్ లో న్యూట్రెండ్ ఫాలో అవ్వడం...అందులో ఓ ట్రెండ్ ని సృష్టించడం అతడికే తెలిసిన టెక్నిక్. టాలీవుడ్ లో చాలా మంది హీరో లున్నా రు. రామ్ చరణ్, మహేష్, ఎన్టీఆర్ , ప్రభాస్ ఇలా పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న స్టార్లే వీళ్లంతా. కానీ వాళ్లెవ్వరూ స్టైలింగ్ ను పెద్దగా అనుసరించారు. %ూశ్రీంశీ =ముఎ% - కొడుకు కోసం కేకును తయారు చేసిన యంగ్ హీరో ఎక్కడైనా ఒకేలా: ఆన్ ది స్క్రీన్ తప్ప ఆఫ్ ది స్క్రీన్ లో ఆ రకంగా ఉండేందుకు ఆసక్తి చూపించారు. కానీ బన్నీ మాత్రం ఆఫ్ ది స్క్రీన్ లోనూ స్టైలింగ్ ను అనుసరించడంలో మాస్టర్. తెర ముందు ఎలా కనిపిస్తాడో? తెర వెనుక కూడా అంతే ఫ్యాషన్ తో స్టైలింగ్ ను ఫాలో అవుతాడు. అందుకే స్టైలిష్ స్టార్ అయ్యాడు? అన్నది అంతే వాస్తవం. ప్రస్తుతం అట్లీ దర్శక త్వంలో ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో బన్నీ ఎంత స్టైలిష్ గా కనిపిస్తాడు? అన్న దానిపై చర్చ జరుగుతూనే ఉంది. స్లిమ్ లుక్ లో బన్నీ: ఈ విషయంలో అట్లీ ఎంత మాత్రం రాజీ పడే దర్శకుడు కాదు. ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే విదేశీ స్టూడియోల్లో బన్నీ స్టైలిష్ లుక్ కి సంబంధించిన ఎన్నో టెస్ట్ లు జరిగాయి. దీని వెనుక ఎంతో మంది డిజైనర్లు పని చేసారు. ఫైనల్ గా ఓ లుక్ డిసైడ్ అయింది. పాత్రకు తగ్గట్టు అట్లీ సంతృప్తి చెందే లుక్ ఒకటి రెడీ అయింది. సినిమాలో ఆ లుక్ ఎలా ఉంటుంది? అన్నది ఆసక్తికరం. తాజాగా బన్నీ పిక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది.

# ఇకపై టికెట్ రేట్లు పెంచం..

## నిర్మాతలు, దర్శకులు మా వద్దకు రావొద్దు : మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.తమది పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వమని, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. "హీరోలకు వందల కోట్ల రూపాయల రెమ్యునరేషన్లు ఇచ్చి, ఆ భారాన్ని పేదలపై మోపడం సరికాదు. టికెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడాన్ని అంగీకరించం" అని కోమటిరెడ్డి అన్నారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలంటే ధరలు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసారి 'అఖండ-2' విషయంలో పొరపాటు జరిగిందని, భవిష్యత్తులో ఇది పునరావృతం కాదని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.


Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com